తెలుగు డిజిటల్ దినపత్రిక
# సిరి
...People Voice | www.siridaily.com
బుధవారం, అక్టోబర్ 01, 2025 | సంపుటి-1 సంచిక-290 పేజీలు-13
The Largest Readers Local Digital Daily




## గడప గడపకు..
# కాంగ్రెస్ బాకీ కార్డు పంపిణీ చేద్దాం

### ఫీజ్ రియంబర్స్మెంట్ చెల్లించలేని చేతకాని ప్రభుత్వం కాంగ్రెస్

వివరాలు 3లో

- గ్యారెంటీలకు బై బై చెప్పి లంకె బిందెల వేట పట్టిన సీఎం రేవంత్
- ఎన్నికల ముందు రేవంత్ ఓ రజనీకాంత్.. ఎన్నికల తర్వాత గజనీకాంత్
- కాంగ్రెస్ ప్రభుత్వం పై ఘాటు విమర్శలు చేసిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు

నియోజకవర్గంలోని ప్రతి గడపగడపకు కాంగ్రెస్ పార్టీ కార్డులను పంపిణీ చేయాలని, అధికారంలోకి వచ్చాక వంద రోజుల్లో హామీలు పూర్తి చేస్తామని, అబద్ధపు హామీలతో ప్రజల గొంతు కోసిన కాంగ్రెస్ ప్రభుత్వం గురించి ఈ బాకీ కార్డులను విడుదల చేస్తున్నట్లు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు తెలిపారు. జిల్లా కేంద్రం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన మాట్లా డుతూ, ప్రతి రైతుకు కాంగ్రెస్ పార్టీ రూ.డెబ్బై ఐదు వేలు రైతుబంధు బాకీ పడిందని,కాంగ్రెస్ పార్టీ ప్రతి మహి ళకు బాకీ పడ్డ రూ.నలభై నాలుగు వేలు ఇచ్చి ఓట్లు అడగాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ తొమ్మిదేళ్లలో రూ .ఇరవై వేలు కోట్లు ఫీజు రియంబర్స్మెంట్ డబ్బు చెల్లించాడని, ఫీజు రీయింబర్స్మెంట్ కోసం ఒక రూపాయి చెల్లించని చేతకాని ప్రభుత్వం కాంగ్రెస్ అన్నారు. కేసీఆర్ కిట్టు బందు, న్యూట్రిషన్ కిట్టు బందు, రైతుబంధు బందు, కళ్యాణ లక్ష్మి బందు, విద్యార్థులకు ఫీజు రీఎంబర్స్మెంట్ బందు, చివరికి కేసీఆర్ ఇచ్చిన ట్రాక్టర్లలో డిజిల్ కూడా బందు చేశారని ఆరోపించారు. గ్యారంటీలకు బై బై చెప్పి సీఎం రేవంత్ లంకె బిందెల వేట పట్టిండని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఏం బాకీ పడింది? ఒక్కొక్క మహిళకు ఎంత బాకీ పడింది? ఒక్కొక్క రైతుకు ఎంత బాకీ పడింది? ఒక్కొక్క ఇంటికి ఎంత బాకీ పడ్డదో తెలిసేలా బాకీ కార్డు విడుదల చేస్తున్నట్లు తెలిపారు.

సిద్దిపేట ప్రతినిధి, (సిరి న్యూస్)

## స్థానిక సంస్థల నిర్వహణకు
# పకడ్బందీ ఏర్పాట్లు

- ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు
- రాజకీయ పార్టీల ప్రతినిధులకుసహకరించాలి
- రెండేసి దశల్లో ఎన్నికల నిర్వహణ
- ముందు పరిషత్ తర్వాత సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికలు
- మున్సిపాలిటీల్లో ఎన్నికల కోడ్ అమలుండదు
- రూ 50 వేలకు మించి డబ్బులు తీసుకెళ్తే ఆధారాలు చూపించాలి
- మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్, సంగారెడ్డి కలెక్టర్ ప్రావీణ్య, సిద్దిపేట కలెక్టర్ హైమావతి

2









## అక్రమ నిర్మాణాలపై
# రెవెన్యూ కొరడా

- 14 నిర్మాణాలను కూల్చివేసిన రెవెన్యూ అధికారులు
- నిర్మించడం కూల్చివేయడం రొటీన్, వీటికి శాశ్వత పరిష్కారం ఎక్కడ?

6

# సద్దుల సంబురం

ఒక్కేసి పువ్వేసి చందమామ.. ఒక్క జాము ఆయె చందమామ.. రామ రామ రామ ఉయ్యాలో.. రామనే శ్రీరామ ఉయ్యాలో.. అంటూ ఉమ్మడి మెదక్ జిల్లాలో మంగళవారం సద్దుల బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చిన ఆడబిడ్డలు ప్రధాన కూడళ్లు, ఆలయాల వద్ద బతుకమ్మలు పెట్టి ఆడిపాడారు. అనంతరం చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేశారు.

లోపలి పేజీల్లో..





## అమ్మవారి దయతో అందరూ
# సుభిక్షంగా ఉండాలి

- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి
- ఏడుపాయల దుర్గమ్మను దర్శించుకున్న మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి

5



# ఎన్నికల నిర్వహణకు పటిష్టమైన ఏర్పాట్లు

- ★ ఎన్నికలు సజావుగా జరగాలి
- ★ జిల్లా కలెక్టర్ హైమావతి



**సిద్దిపేట ప్రతినిధి,సెప్టెంబర్ 30 (సిరి న్యూస్)** జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పటిష్ట కార్యాచరణ అమలు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ హైమావతి అన్నారు. సోమవారం సిద్దిపేట కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ, ఏర్పాట్లపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, జడ్పి సిఈఓ, అడిషనల్ డీసీపీ, డిపిఓలతో కలిసి జిల్లా కలెక్టర్ పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎంపిటిసి, జెడ్పిటిసి, గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికల నిర్వహణకు సోమవారం రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిందని,గ్రామపంచాయితి ఎన్నికలను మూడు విడతలుగా జిల్లాలోని ఇరవై ఆరు మండలాల్లోని ఐదు వందల ఎనిమిది గ్రామపంచాయితీలకు నాలుగు వేల ఐదు వందల ఎనిమిది వార్డులలో పోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. అదే విధంగా ఇరవై ఆరు జడ్పిటిసి, రెండు వందలముప్పై యంపిటిసి స్థానాల ఎన్నికలను రెండు విడతలలో నిర్వహించేందుకు పటిష్టమైన ఏర్పాట్లను సిద్ధం చేయడం జరిగిందనన్నారు. గ్రామపంచాయితి ఎన్నికలను మొదటి విడతలో గజ్వెల్, జగదేవ్ పూర్, మర్కుక్, ములుగు, వర్గల్, రాయపోల్, దౌల్తాబాద్ మండలాల్లో,రెండవ విడతలో నంగునూర్, సిద్దిపేట అర్బన్, సిద్దిపేట రూరల్, చిన్నకొడుర్, నారాయణరావు పేట, మిర్దొడ్డి, బెజ్జంకి, తొగుట్ట, అక్బర్ పేట భూంపల్లి, దుబ్బాక మండలాల్లో, మూడవ విడతలో అక్కన్నపేట, దూల్ మిట్ట, హుస్నాబాద్, కొహెడ, మద్దూర్, కుకునూర్ పల్లి, కొండపాక, చెర్యాల, కొమురవెల్లి మండలాల్లో ఎన్నికలను నిర్వహించనున్నట్లు తెలిపారు.జడ్పిటిసి, యంపిటిసి ఎన్నికలను రెండు విడతలలో గ్రామపంచాయితీలలో ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని,మొదటి విడతలో సిద్దిపేట రూరల్, సిద్దిపేట అర్బన్, నారాయణ రావుపేట, చిన్నకొడూర్, నంగునూర్, దుబ్బాక, అక్బర్ పేట భూంపల్లి, మిర్దొడ్డి, ద్వౌల్తాబాద్, తొగ్గుట్ట, చెర్యాల, కొమురవెల్లి, రాయపోల్, దూల్ మిట్ట, మద్దూర్ మొత్తం పదిహేను జడ్పిటిసి, నూట ఇరవై ఎనిమిది యంపిటిసి స్థానాలకు,రెండవ విడతలో గజ్వెల్, కొండపాక, కుకునూర్ పల్లి, జగదేవ్ పూర్, ములుగు, వర్గల్, మర్కుక్, హుస్నాబాద్, అక్కన్నపేట, కొహెడ, బెజ్జంకిలలోని పదకొండు జడ్పిటిసి, నూట ఐదు యంపిటిసి స్థానాలకు ఎన్నికలను నిర్వహించడం జరుగుతుందన్నారు. నోటిఫికేషన్ వెలువడిన నాటి నుండి ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు జిల్లాలో పటిష్టమైన చర్యలు తీసుకున్నామని,ఎన్నికల షెడ్యూల్ విడుదల జరిగిన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి వెంటనే ఎన్నికలు జరిగే గ్రామీణ ప్రాంతాలలో అమలులోకి రావడం జరుగుతుందన్నారు. ఎం.సి.సి నిబంధనల ప్రకారం తీసుకోవాల్సిన చర్యలను చేపట్టీ మండల అధికారులు రిపోర్ట్ అందించాలన్నారు.




## మోడల్ కోడ్ అఫ్ కండక్ట్ కచ్చితంగా పాటించాలి

- జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 30 (సిరి న్యూస్) :** రెండవ స్థానిక సంస్థల ఎన్నికల 2025, ఎంపిటిసి, జెడ్పిటిసి, సర్పంచ్, వార్డు సభ్యుల స్థానిక ఎన్నికల ఏర్పాట్లు పూర్తయినట్లు జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు. మంగళ వారం కలెక్టరేట్ సమావేశమందిరంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులు , అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భముగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర ఎన్నికల కమిషన్ ,స్థానిక సంస్థల ఎన్నికలకు షెడ్యూల్ విడుదల చేసిన నేపథ్యంలో నిన్నటి నుండి మోడల్ కోడ్ అఫ్ కండక్ట్ కోడ్ కచ్చితంగా అమలులో ఉంటుందని అన్నారు . ప్రభుత్వ ఉద్యోగులు, రాజకీయ పార్టీ ప్రతినిధులు ఎంసిసి నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలని తెలిపారు . రాజకీయ పార్టీ ప్రతినిధులకు ఏవైనా సందేహాలు ఉంటే అధికారులతో సమగ్రంగా నివృత్తి చేసుకోలావని తెలిపారు . ఎన్నికల కోడ్ నిబంధనలు , లా అండ్ ఆర్డర్ నిబంధనలు 100శాతం పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టంగా పేర్కొన్నారు.ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన నేపథ్యంలో రాజకీయ పార్టీల నాయకులు, యువత సోషల్ మీడియా వినియోగం విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. జిల్లా లో 25 జెడ్.పీ.టీ.సీ, 261 ఎం.పీ.టీ.సీ స్థానాలకు రెండు విడతలలో ఎన్నికలు నిర్వహించేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. జిల్లా లో మొత్తం 613 గ్రామ పంచాయతీలకు గాను తొలి విడతలో 334 జీ.పీలు, 2872 వార్డులు, రెండవ విడతలో 279 జీ.పీలు, 2498 వార్డులో ఎన్నికలు నిర్వహించేలా ప్రణాళికలు రూపొందించామని అన్నారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని నియమిస్తూ, వారికి మలివిడత శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని రాజకీయ పార్టీ ప్రతినిధులకు తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, జడ్పీ సీఈఓ జానకిరెడ్డి, డి పి ఓ సాయిబాబా, జిల్లా వెనుకబడినతరగతులసంక్షేమశాఖ అది అధికారి జగదీష్, కాంగ్రెస్ పార్టీ. పాషా, బి ఆర్ ఎస్, తారా సింగ్, బిజెపి, తులసి రెడ్డి, సిపిఎం.అడివయ్యా, సిపిఐ.కృష్ణ, ఎంఐఎం.యాకూబ్ అలీ, టిడిపి.బదయ్య, బీఎస్పీ.డేవిడ్ , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ ప్రతినిధి:సెప్టెంబర్ 30 (సిరి న్యూస్) :** జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్టు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిల్లాలో ఎన్నికల నిర్వహణ కు సంబందించిన వివరిరాలు వెల్లడించారు. జిల్లాలోని 21 మండలాల పరిధిలో 21 జెడ్పీటీసీ, 190 ఎంపీటీసీ, 492 గ్రామ పంచాయతీ, 4,220 వార్డు మెంబర్ పదవులకు ఎన్నికలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. పరిషత్ ఎన్నికలు రెండు దశల్లో, పంచాయతీ ఎన్నికలు రెండు దశల్లో జరుగనుండగా 2,846 బ్యాలెట్ బాక్సు సిద్ధం చేశామన్నారు. స్టేజ్ 1, స్టేజ్ 2 రిటర్నింగ్ ఆఫీసర్లు, ప్రిసైడింగ్ ఆఫీసర్లు, ఇతర పోలింగ్ పర్సన్స్ కలిపి మొత్తం 6,600 మంది పోలింగ్ అధికారులు, సిబ్బంది అవసరం కాగా వారికి ఒక విడత శిక్షణ పూర్తయిందన్నారు. పోలింగ్ అధికారులు, సిబ్బందికి వారి సొంత మండలంలో కాకండా వేరే మండలంలో ఎన్నికల విధులు వేయడం జరుగుతుందన్నారు.ఎన్నికల షెడ్యూల్ వెలువడిన సోమవారం నుంచే ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిందని తెలిపారు.ఎన్నికల కోడ్ ఎవరు ఉల్లంఘించినా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. జెడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్, వార్డు మెంబర్ ఎన్నికలు జరిగే ప్రాంతాల్లోనే ఎన్నికల కోడ్ అమలులో ఉంటుందని, జిల్లాలో ఎన్నికలు లేని మెదక్, రామాయంపేట, నర్సాపూర్, తూప్రాన్ మున్సిపల్ పట్టణాల్లో కోడ్ ఉండదని స్పష్టం చేశారు. . ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు ప్రచారానికి ముందస్తుగా అనుమతులు తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. బైక్, కారు ర్యాలీలకు, మీటింగ్లకు సైతం ముందుగా అనుమతి తీసుకోవాలన్నారు. ఎన్నికల కోడ్ పక్కగా అమలయ్యేలా చూసేందుకుగాను ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్లను ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. ఎక్కడైనా ఎవరైనా కోడ్ ఉల్లంఘించినా, డబ్బులు పంచినా కంట్రోల్ రూమ్కు ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఎవరూ రూ.50 వేల కంటే ఎక్కువ డబ్బులు వెంట తీసుకెళ్ల కూడదని, పెళ్లిల్లు, ఆసుపత్రి ఖర్చులు, పిల్లల కాలేజీ ఫీజులు చెల్లించేందుకు అంతకు మించి డబ్బు తీసుకెళ్తు పట్టుబడితే సరైన ఆధారాలు సమర్పించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ విషయంలో 24 గంటల లోపు గ్రీవెన్స్ కమిటీని సంప్రదిస్తే విచారణ జరిపి పక్కా ఆధారాలు ఉంటే డబ్బులు తిరిగి ఇవ్వడం జరుగుతుందని, లేకుంటా ఎన్నికల కమీషన్ ఆదేశాల ప్రచారం చర్యలుంటాయని చెప్పారు. పేపర్, టీవీ, సోషల్ మీడియా యాడ్స్ విషయంలో పార్టీలు, అభ్యర్థులు ఎంసీఎంసీ కమిటీ నుంచి ముందస్తు అనుమతి తీసుకోవాలని సూచించారు. ప్రచారంలో వ్యక్తిగత దూషనలు, మరపరమైన వ్యాఖ్యలు చేయొద్దని చెప్పారు. ఆలయాలు, చర్చీలు, మసీదుల వద్ద ఎన్నికల ప్రచారం నిర్వహించొద్దన్నారు. అడిషనల్ ఎస్పీ మహెందర్ మాట్లాడుతూ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా, ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎన్నికల కోడ్ లో బాగంగా చెక్ పోస్టులు ఏర్పాటు చేస్తామని, పోలింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్ల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. ప్రచారం సందర్భంగా ర్యాలీలకు, లౌడ్ స్పీకర్ లకు ముందుగా అనుమతి తీసుకోవాలని చెప్పారు. లైసెన్స్ ఆయుదాలు కలిగి ఉన్నవారు వాటిని డిపాజిట్ చేయాలని సూచించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ నగేష్, జెడ్పీ సీఈఓ ఎల్లయ్య, డీపీఓ యాదయ్య ఉన్నారు.

## ఎన్నికలు పారదర్శకంగా జరిగేలా చూడాలి

**మెదక్ ప్రతినిధి:సెప్టెంబర్ 30 (సిరి న్యూస్) :** ఎన్నికలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మంగళవారం ఐడిఓసీ కార్యాలయపు వీడియో కాన్ఫరెన్స్ హాలులో స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన సందర్భంగా రాజకీయ పార్టీలు ఎన్నికలలో పాటించాల్సిన నియమ, నిబంధనల గురించి జిల్లా కలెక్టర్ రాజకీయ పార్టీల నేతలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సోమవారం నుంచి ఎన్నికల కోడ్ అములులో వచ్చినట్లు తెలిపారు. అనుమతులు లేకుండా ఎలాంటి రాజకీయ పార్టీల సమావేశాలు, సభలు నిర్వహించరాదని సూచించా రు. జిల్లాలో రాజకీయ పార్టీల ఫ్లెక్సీలు, వాల్ రైటింగ్ లను తొలగించాలని స్పష్టం చేశారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తూ విద్వేషాలు రెచ్చగొట్టేలా వ్యవహరించే వారిపై ఎన్నికల సంగం నిబంధనలు మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఓటర్లను ప్రలోభ పెట్టే విధంగా ఎవరైనా వ్యవహరిస్తే నేరుగా 9391942254 ఫిర్యాదు చేయవచ్చనితెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. కోడ్ అమలులో ఉన్నందున రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు లౌడ్ స్పీకర్లు వినియోగించడానికి అనుమతి లేదని వివరించారు. రాజకీయ పార్టీలు ఆలయాలు, మసీదులు, చర్చిలు, ప్రార్థన స్థలాలు, పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో సమావేశాలు, ప్రచార కార్యక్రమాలు నిర్వహించొద్దని సూచించారు. జిల్లాలో మెదక్,నర్సాపూర్ ,తూప్రాన్, రామాయంపేట్ మున్సిపాళ్లను మినహాయిస్తూ మిగిలిన గ్రామపంచాయతీలలో ఎన్నికల కోడ్ అమలులో ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నగేష్, అదనపు ఎస్పీ మహేందర్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య, డీఎస్పీ ప్రసన్నకుమార్ పాల్గొన్నారు.




## గడప గడపకు

# కాంగ్రెస్ బాకీ కార్డు పంపిణీ చేద్దాం

### ఫీజ్ రియంబర్స్మెంట్ చెల్లించలేని చేతకాని ప్రభుత్వం కాంగ్రెస్

- గ్యారెంటీలకు బై బై చెప్పి లంకె బిందెల వేట పట్టిన సీఎం రేవంత్
- ఎన్నికల ముందు రేవంత్ ఓ రజనీకాంత్..ఎన్నికల తర్వాత గజనీకాంత్
- కాంగ్రెస్ ప్రభుత్వం పై ఘాటు విమర్శలు చేసిన మాజీ మంత్రి,ఎమ్మెల్యే హరీష్ రావు

**సిద్దిపేట ప్రతినిధి, సెప్టెంబర్ 30 (సిరి న్యూస్)** నియోజకవర్గంలోని ప్రతి గడపగడపకు కాంగ్రెస్ పార్టీ కార్డులను పంపిణీ చేయాలని, అధికారంలోకి వచ్చాక వంద రోజుల్లో హామీలు పూర్తి చేస్తామని, అబద్దపు హామీలతో ప్రజల గొంతు కోసిన కాంగ్రెస్ ప్రభుత్వం గురించి ఈ బాకీ కార్డులను విడుదల చేస్తున్నట్లు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు తెలిపారు. జిల్లా కేంద్రం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ,ప్రతి రైతుకు కాంగ్రెస్ పార్టీ రూ.డెబ్బై ఐదు వేలు రైతుబంధు బాకీ పడిందని,కాంగ్రెస్ పార్టీ ప్రతి మహిళకు బాకీ పడ్డ రూ.నలబై నాలుగు వేలు ఇచ్చి ఓట్లు అడగాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ తొమ్మిదేళ్లలో రూ.ఇరవై వేలు కోట్లు ఫీజు రియంబర్స్మెంట్ డబ్బు చెల్లించాడని,ఫీజు రీయింబర్స్మెంట్ కోసం ఒక రూపాయి చెల్లించని చేతకాని ప్రభుత్వం కాంగ్రెస్ అన్నారు. కేసీఆర్ కిట్టు బందు, న్యూట్రిషన్ కిట్టు బందు, రైతుబంధు బందు, కళ్యాణ లక్ష్మి బందు, విద్యార్థులకు ఫీజు రీఎంబర్స్మెంట్ బందు, చివరికి కేసీఆర్ ఇచ్చిన ట్రాక్టర్లలో డిజిల్ కూడా బందు చేశారని ఆరోపించారు. గ్యారంటీలకు బై బై చెప్పి సీఎం రేవంత్ లంకె బిందెల వేట పట్టిండని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఏం బాకీ పడింది? ఒక్కొక్క మహిళకు ఎంత బాకీ పడింది? ఒక్కొక్క రైతుకు ఎంత బాకీ పడింది? ఒక్కొక్క ఇంటికి ఎంత బాకీ పడ్డదో తెలిసేలా బాకీ కార్డు విడుదల చేస్తున్నట్లు తెలిపారు. వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న వారు పండుగకు ఊర్లకు వస్తారు.. సిద్దిపేట నియోజకవర్గంలో ప్రతి ఇంటికి బాకీ కార్డు పంపిణీ చేయాలని, గ్రామ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు అందరు కలిసి ప్రతి ఇంటికి పోయి ఈ బాకీ కార్డుని అందజేసి, కాంగ్రెస్ పార్టీ ఆ ఇంటికి ఎంత బాకీ పడిందో వివరించాలన్నారు. కాంగ్రెస్ మోసాలను, కాంగ్రెస్ పాలన తీరు పై ప్రతి ఇంట్లో ఈ చర్చ జరగాలని కోరారు. రైతుబంధు రైతుతో పాటు కౌలు రైతుకి ఇస్తామన్నారు.. ఒక రూపాయి అయినా కౌలు రైతుకు ఇచ్చారా? అని ప్రశ్నించారు. కరోనా వచ్చినా కేసీఆర్, ఎమ్మెల్యేలు, మంత్రుల జీతాలు బంద్ పెట్టిండు గాని రైతులకు రైతు బంధు ఆపలేదని,పెద్ద పెద్ద రైతులకు మాత్రమే కేసీఆర్ రైతు బంధు ఇస్తున్నారని అన్నీ అబద్దాలే అన్నాడు.. మరి ఇప్పుడు రేవంత్ రెడ్డి ఏం చేస్తున్నాడని,కుర్చీలో కూర్చుంటే కేసీఆర్ చేసింది కరెక్ట్ అని రేవంత్ రెడ్డికి ఇప్పుడు అర్థమవుతుందన్నారు. రెండు వందలు ఉన్న పెన్షన్ ని కేసీఆర్ రెండు వేలు చేసి,పదంతులు పెన్షన్ పెంచిండని,కాంగ్రెస్ నాలుగు వేలు పెన్షన్ ఇస్తా అని,ఈరోజు వరకు లేదని, ఒక ఇంట్లో అత్త, కోడలుకు ఇద్దరికీ ఇస్తామన్న రేవంత్ రెడ్డివి అన్నీ గజినీకాంత్ మాటలని ఆరోపించారు. గాంధీల మాట చెప్పి, సంతకాలు పెట్టి,బాండ్ పేపర్ రాసిచ్చి ఇంటింటికి పంచిన్రు.. ఒక దిక్కు రేవంత్ రెడ్డి సంతకం, మరోదిక్కు భట్టి విక్రమార్క సంతకం పెట్టి గ్యారంటీ పేపర్లు పంచిర్రు.. వంద రోజుల్లో ఇస్తామని చెప్పి ఏడు వందల రోజులైనా ఇప్పటివరకు ఒక్క హామీ నెరవేర్చలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మొదటి క్యాబినెట్ లోనే ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత తెస్తామని, ముప్పై క్యాబినెట్ లైనా ఊసే లేదని,ఇచ్చిన హామీల అమలు గురించి ఎవరైనా అడుగుతారేమో అని రాహుల్ గాంధీ తెలంగాణ ముఖం చూడట్లేదని మండిపడ్డారు.

పద్దెనిమిది ఏళ్లు నిండిన ప్రతి అక్కకు,చెల్లెకు మహాలక్ష్మి కింద రెండు వేల ఐదు వందలు ఇస్తామన్నారు..మాట్లాడితే మహిళలను కోటీశ్వరులని చేస్తామంటారు.. ఎవరైనా అయ్యారా? అని సూటిగా ప్రశ్నించారు. ఈ బాకీ కార్డు లోకల్ బాడీ ఎన్నికల్లో మంచి బ్రహ్మాస్త్రమని,ఇది కాంగ్రెస్ పాలిట ఉరితాడు అవుతుందని జోస్యం చెప్పారు. యూరియా బస్తాలు ఇచ్చే తెలివి లేదు కానీ ఊరుకో మద్యం దుకాణం పెడతాడట..బ్రూవర్లు పెడతాడట.. బెల్ట్ షాపులు పెడతారట..మొత్తానికి తాగుబోతుల తెలంగాణ చేస్తానని రేవంత్ చెప్పడం హాస్యాస్పదమన్నారు. తులం బంగారం ఏమైంది రేవంత్ రెడ్డి? కనీసం కల్యాణ లక్ష్మి చెక్కుల పైసలు కూడా ఇస్తలేవు..విద్యార్థులకు రూ.ఐదు లక్షల భరోసా కార్డు అన్నారు.. ఒక విద్యార్థి కైనా ఇచ్చారా..రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తా అన్నావ్.. కనీసం ఐదు వేల ఉద్యోగాలను వచ్చావా..కేసీఆర్ నోటిఫికేషన్ ఇచ్చి, పరీక్ష పెట్టి రిజల్ట్ ఇస్తే కాయితాలు పంచి నీ ఖాతాలో వేసుకున్నావని మండిపడ్డారు.

రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తానని రాహుల్ గాంధీ అశోక్ నగర్ చౌరస్తాలో చెప్పిన మాట వాస్తవము కాదా..నిజమే అని నిరుద్యోగ యువతీ యువకులు నమ్మారని,రాహుల్ గాంధీ మోసం చేశారని,ప్రియాంక గాంధీ హుస్నాబాదులో నిరుద్యోగ భృతి రూ.నాలుగు వేలు ఇస్తామన్న హామీ ఏమైందని,కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఎంతెంత బాకీ పడిందో స్పష్టంగా ఈ బాకీ కార్డ్ ద్వారా ప్రజలకు గుర్తు చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి దసరా పండక్కి ప్రతి మహిళకు కేసీఆర్ చీరలు ఇచ్చారని, నేను పట్టుచీరలు ఇస్తా అన్న రేవంత్ పట్టుచీర లేదు కదా ఉన్న చీర ఊసే లేదన్నారు. నీళ్ల విషయంలో అబద్దాలు, నియామకాల ఓవిషయంలో అబద్దాలు, నోరు తెరిస్తే అన్ని అబద్ధాలేనన్నారు. కనీసం కేసీఆర్ కొనిచ్చిన ట్రాక్టర్లలో డీజిల్ కూడా పోయలేక రేవంత్ రెడ్డి ఇబ్బందులు పడుతున్నాడని,పండుగ పూట కనీసం కరెంటు బుగ్గలు పెట్టలేనిది ఈ చేతకాని ప్రభుత్వం అని ఆరోపించారు. కంచ గచ్చిబౌలిలో, బంజారా హిల్స్లో, జూబ్లీహిల్స్ లో భూముల అమ్ముతా అని రేవంత్ రెడ్డి బయలుదేరిండు..కేసీఆర్ ఉండంగా ఎట్లుండే తెలంగాణ, రేవంత్ రెడ్డి పాలనలో ఎట్లయింది తెలంగాణ అని ప్రజలకు వివరించాలని కోరారు.ముఖ్యమంత్రి తమిళనాడులో అక్కడి గవర్నమెంట్ పొద్దున్న టిఫిన్ పెడుతుందని పొగిడిండు..కేసీఆర్ ప్రారంభించిన సీఎం బ్రేక్ఫాస్ట్ పథకాన్ని అధికారంలోకి వచ్చినంక బంధు పెట్టిన ఘనత రేవంత్ రెడ్డికే దక్కుతుందన్నారు. గుంత పడితే ఫోన్ చేయండి అని ఆర్అండ్ బి మంత్రి కోమటిరెడ్డి అంటారు..కోమటిరెడ్డి నరకమంటే బాగా నరుకుతాడు కానీ గుంత లేని రోడ్డు లేదని,ఫ్యూచర్ సిటీ అని లేని సిటీకి ఆరు లైన్ల రోడ్ వేస్తాడట.. ఉన్న రోడ్లను మాత్రం పట్టించుకోరంట అని ఎద్దేవా చేశారు. ఏది ఏమైనా కాంగ్రెస్ పార్టీ చేస్తున్న మోసాన్ని ప్రజలకు వివరించాలని కోరారు.



# సిరి ఆధ్యాత్మికం

# శ్రీ దేవి శరన్నవ రాత్రుల ప్రత్యేకం




## మహిషాసురమర్ధిని స్తోత్రం

*అయిభోః శత మఖ ఖండిత కుండలి*
*తుండితముండ గణాధిపతే; రిపుగ*
*జగండ విదారణచండ*
*పరాక్రమ శౌండ మృగాధిపతే।*
*నిజభుజదండ నిపాతితచండ*
*నిపాతితముండ భటాధిపతే;*
*జయ జయహే! మహిషాసురమర్ధిని*
*రమ్యకపర్ధిని శైలసుతే॥*

ధర్మ విజయానికి ప్రతీకలు దేవీ శరన్నవరాత్రులు ఆశ్వయుజం వచ్చిందంటే మనం ఆదిపరాశక్తిని కొలిచే అదృష్టాన్ని పొందినట్లే. అమ్మను కొలిచే ఈ తొమ్మిది రోజులను నవరాత్రులుగాను, ఇది శరదృతువులో వస్తుంది కనుక శరన్నవరాత్రులుగాను, దేవిని ఆరాధిస్తాము కనుక దేవీ నవరాత్రులుగాను మనం భావించి భక్తితో అర్చించాలి. అత్యంత పవిత్ర శుభదినాలైన దేవి నవరాత్రులలో ఆదిపరాశక్తిని ఆరాధించే విధానాన్ని దేవీ భాగవతం, స్కాంద పురాణం, విష్ణు పురాణం, దేవి త్రిశతి మున్నగు గ్రంథాలు చక్కగా వివరించాయి. దేవీ నవరాత్రులలో అమ్మను మనం వివిధ అలంకారాలలో పూజించాలి.

ఆశ్వీజ పాడ్యమినాడు కలశ స్థాపన చేసి, దేవుని ఆవాహనం చేసి, నవమి వరకు పూజలు చేస్తారు. ఈ తొమ్మిది రోజులు అన్ని శక్తి పీఠాల్లో, దేవాలయాల్లో, ఇళ్లల్లో, ఈ మధ్యకాలంలోనైతే మండపాలలో అమ్మ ఆదిపరాశక్తిని అర్చించడం జరుగుతుంది. అదే మన సంప్రదాయం.

*సర్వమంగళ మాంగళ్యే;*
*శివే సర్వార్ధ సాధికే।*
*శరణ్యే త్రయంబకే గౌరీ;*
*నారాయణి నమోస్తుతే॥*

చెడును నశింపజేసి మంచిని నెలకొల్పడానికి, దానవత్వాన్ని తుంచి, మానవత్వాన్ని స్థాపించడానికి, అధర్మాన్ని శిక్షించి, ధర్మాన్ని రక్షించి ధర్మ విజయం సాధించడానికి, క్షేత్రమైన ఈ

### ఓం శ్రీ మాత్రే నమః

### దేవీ నమోస్తు తే

యా దేవీ సర్వభూతేషు;
'మాతృ' రూపేణ సంస్థితాః।
నమస్తస్యై నమస్తస్యై;
నమస్తస్యై నమోస్తు తే॥

..................

యా దేవీ సర్వభూతేషు:
'ధృతి' రూపేణ సంస్థితాః।
నమస్తస్యై నమస్తస్యై;
నమస్తస్యై నమోస్తు తే॥

............

యా దేవీ సర్వభూతేషు;
'శక్తి' రూపేణ సంస్థితాః।
నమస్తస్యై నమస్తస్యై;
నమస్తస్యై నమోస్తు తే॥

..................

యా దేవీ సర్వభూతేషు;
'కాంతి' రూపేణ సంస్థితాః।
నమస్తస్కై నమస్తస్యై;
నమస్తస్యై నమోస్తు తే॥

..................

యా దేవీ సర్వభూతేషు;
'శాంతి' రూపేణ సంస్థితాః।
నమస్తస్యై నమస్తస్యై;
నమస్తస్యై నమోస్తు తే॥

నవరాత్రులు జగత్తుకు స్ఫూర్తిని చైతన్యాన్ని కలిగిస్తున్నాయి.

*యా దేవి సర్వభూతేషు;*
*శక్తి రూపేణ సంస్థితా।*
*నమస్తస్యై నమస్తస్యై;*
*నమస్తస్యై నమోస్తుతే॥*

(సమస్త ప్రాణి కోటీలో శక్తి రూపంగా గోచరించే దేవికి నమస్కారం.) అని మార్కండేయ పురాణం చెబుతుంది. శక్తి లేని పదార్థం ఏ పని చేయలేదని భాష్యం పేర్కొంటుంది. ఈ నామ రూపక ప్రపంచం లో ఆదిపరాశక్తి ఉందని యజుర్వేదం చెబుతోంది. "అహం బ్రహ్మస్వరూపిణి మత్తః ప్రకృతి పురుషాత్మకం జగత్" "నేను బ్రహ్మస్వరూపిణిని నావల్లనే ప్రకృతి పురుషాత్మక జగత్తు అంతా ఉద్భవించింద"ని దేవి తెలుపుతుంది. అమ్మ అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకి ఆదిపరాశక్తి ఆదిమధ్యాంతరహిత. శుద్ధ పరబ్రహ్మ స్వరూపిణి. ఆ తల్లి సృష్టి వేళలో సృజన రూపిణి. పాలన వేళలో జగద్రక్షిణి. సంహార వేళ రుద్ర రూపిణి. ఆ తల్లి ఇచ్ఛాశక్తి. జ్ఞాన శక్తి. క్రియాశక్తి. దేవకార్య నిర్వహణార్థం త్రిమూర్తుల దివ్య శక్తులను ఉన్ముఖం చేసి సర్వదేవతాశక్తులను కేంద్రీకృతం చేస్తూ చేసిన యజ్ఞంలో "చితగ్నిగుండసంభూత"గా ఆవిర్భవించిన దివ్య కాంతిపుంజం. పరమేశ్వరుని శుద్ధ మంగళ స్వరూపం. ఆ జగన్మాత. జగజ్జనని.



## ఆదిశక్తిని ఆదర్శంగా తీసుకుందాం! సనాతన ధర్మాన్ని పరిరక్షిద్దాం!

స్త్రీ శక్తికి ప్రతీక అయిన ఆ తల్లి శుంభ నిశుంభులను అణిచి మహిషాసురుని అంతమొందించి లోకాలను ఎలా పరిరక్షించిందో, అలాగే ఈ సమాజంలో మనకు ఎదురయ్యే రాక్షస ప్రవృత్తుల నుండి మనల్ని మనం రక్షించుకుందాం! దుర్వ్యసనాలను నాశనం చేద్దాం! మనలోని మన చుట్టూ ఉన్న దుర్గుణాలను నశింపజేద్దాం! స్త్రీ అంటేనే శక్తి స్వరూపిణి. స్త్రీ మూర్తిలో అమ్మ ఉంది. ఆ అమ్మే జ్ఞానం. ఆ అమ్మే శక్తి. ఆ అమ్మే అన్నపూర్ణ. ఆ అమ్మే దుర్గాదేవి. ఆ అమ్మే మహిషాసుర మర్ధిని. ఆకలి వేస్తే అన్నం పెడుతుంది. అన్యాయం చేస్తే ప్రాణం తీస్తుంది. అని ప్రతి ఒక్కరు గుర్తించేలా చేస్తుంది. అమృతత్వాన్ని, అమ్మ అవతారాలను, అమ్మరూపాలను తెలియజేసే ఈ ఆశ్వయుజ పాడ్యమి మొదలు నవమి వరకు అమ్మ ఆరాధన వల్ల కలిగే సకారాత్మక శక్తిని ఆ శక్తి ప్రకృతిలో మమేకమై పరాశక్తిగా ఆరాధించే శుభతత్వాన్ని స్వీకరిద్దాం! ఆ దుర్గామాతను ఆదర్శంగా తీసుకొని ఆస్ఫూర్తితో దారిద్ర్యాన్ని దుఃఖాన్ని తరిమి కొడుదాం! దుర్భిక్షాన్ని దుర్వ్యసనాలను నాశనం చేద్దాం! అన్యాయం అత్యాచార అధర్మ అసురీ ప్రవృత్తులను నశింపజేసి ఆ తల్లి స్ఫూర్తితో మనం అన్యాయాన్ని ఎదిరిద్దాం! అత్యాచారాలను అరికడదాం! అధర్మాన్ని దునుమాడుదాం! అసురీ భావాలను అంతం చేద్దాం! మన ఆడుబిడ్డల్ని దుర్గలుగా తీర్చిదిద్దాం! ఆ పరాశక్తిని భక్తితో కొలుద్దాం! అమ్మను అమ్మ శక్తిని ఆదర్శంగా స్వీకరిద్దాం! సనాతన హైందవ ధర్మాన్ని పరిరక్షిద్దాం! అందుకు మనం అందరం కంకణ బద్ధుల మవుదాం!

జగత్తును ఏలే అమ్మ అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకి ఆదిపరాశక్తి ఆదిమధ్యాంతరహిత. శుద్ధ పరబ్రహ్మ స్వరూపిణి. ఆ తల్లి సృష్టి వేళలో సృజన రూపిణి. పాలన వేళలో జగద్రక్షిణి. సంహార వేళ రుద్ర రూపిణి. ఆ తల్లి ఇచ్ఛాశక్తి. జ్ఞాన శక్తి. క్రియాశక్తి. దేవకార్య నిర్వహణార్థం త్రిమూర్తుల దివ్య శక్తులను ఉన్ముఖం చేసి సర్వదేవతాశక్తులను కేంద్రీకృతం చేస్తూ చేసిన యజ్ఞంలో "చితగ్నిగుండసంభూత"గా ఆవిర్భవించిన దివ్య కాంతిపుంజం. పరమేశ్వరుని శుద్ధ మంగళ స్వరూపం. ఆ జగన్మాత.ఆ దుర్గమ్మ జగన్మాత. అనంత బాహువులలో సర్వ దేవతల ఆయుధాల తేజం చేరింది. "న హి కారణం వినాకార్యం" శివోత్పత్తి కారణం లేకుండా కార్యం కలగదు. కాబట్టి దుష్ట శిక్షణ శిష్ట రక్షణ కొరకు అవతరించిన ఆ శక్తి స్వరూపిణి ఆ మాతృ శక్తి మనకు నిత్య స్ఫూర్తి దాయకం. స్త్రీ శక్తికి ప్రతీక అయిన ఆ తల్లి శుంభ నిశుంభులను అణిచి మహిషాసురుని అంతమొందించి లోకాలను ఎలా పరిరక్షించిందో, అలాగే ఈ సమాజంలో మనకు ఎదురయ్యే రాక్షస ప్రవృత్తుల నుండి మనల్ని మనం రక్షించుకుందాం! దుర్వ్యసనాలను నాశనం చేద్దాం! మనలోని మన చుట్టూ ఉన్న దుర్గుణాలను నశింపజేద్దాం! స్త్రీ అంటేనే శక్తి స్వరూపిణి. స్త్రీ మూర్తిలో అమ్మ ఉంది. ఆ అమ్మే జ్ఞానం. ఆ అమ్మే శక్తి. ఆ అమ్మే అన్నపూర్ణ. ఆ అమ్మే దుర్గాదేవి. ఆ అమ్మే మహిషాసురమర్ధిని. ఆకలి వేస్తే అన్నం పెడుతుంది. అన్యాయం చేస్తే ప్రాణం తీస్తుంది. అని ప్రతి ఒక్కరు గుర్తించేలా చేస్తుంది. అమృతత్వాన్ని, అమ్మ అవతారాలను, అమ్మరూపాలను తెలియజేసే ఈ ఆశ్వయుజ పాడ్యమి మొదలు నవమి వరకు అమ్మ ఆరాధన వల్ల కలిగే సకారాత్మక శక్తిని ఆ శక్తి ప్రకృతిలో మమేకమై పరాశక్తిగా ఆరాధించే శుభతత్వాన్ని స్వీకరిద్దాం! ఆ దుర్గామాతను ఆదర్శంగా తీసుకొని ఆస్ఫూర్తితో దారిద్ర్యాన్ని దుఃఖాన్ని తరిమికొడుదాం! దుర్భిక్షాన్ని దుర్వ్యసనాలను నాశనం చేద్దాం! అన్యాయం అత్యాచార అధర్మ అసురీ ప్రవృత్తులను నశింపజేసి ఆ తల్లి స్ఫూర్తితో మనం అన్యాయాన్ని ఎదిరిద్దాం! అత్యాచారాలను అరికడదాం! అధర్మాన్ని దునుమాడుదాం! అసురీ భావాలను అంతం చేద్దాం! మన ఆడుబిడ్డల్ని దుర్గలుగా తీర్చిదిద్దాం! ఆ పరాశక్తిని భక్తితో కొలుద్దాం! అమ్మను అమ్మ శక్తిని ఆదర్శంగా స్వీకరిద్దాం! సనాతన హైందవ ధర్మాన్ని పరిరక్షిద్దాం! అందుకు మనం అందరం కంకణ బద్ధుల మవుదాం!

### దుర్గతి నాశిని సద్గతి దాయిని

ఆ దుర్గమ్మ జగన్మాత. అనంత బాహువులలో సర్వదేవతల ఆయుధాల తేజం చేరింది. "న హి కారణం వినాకార్యం" శివోత్పత్తి కారణం లేకుండా కార్యం కలగదు. కాబట్టి దుష్ట శిక్షణ శిష్ట రక్షణ కొరకు అవతరించిన ఆ శక్తి స్వరూపిణి ఆ మాతృ శక్తి మనకు నిత్య స్ఫూర్తిదాయకం. స్వార్ధ పరత్వం అసూయ ఈర్ష్య ద్వేషాలను కోపావేశాలను అణిచి మానవకోటిని సక్రమ మార్గంలో నడిపించే ఆ తల్లి మనకు సన్మార్గ దర్శిని. చెడు నుండి రక్షించే ఆపద్బాంధవి. సకల విజయాలకు సంపదలకు మూలస్థానం ఆ జగన్మాతయే.



"సాహిత్య కళా విభూషణ్"
**చౌడూరి నరసింహారావు**
ప్రవచన కర్త, ఆధ్యాత్మిక విశ్లేషకులు







# గుమ్మడిదలలో బతుకమ్మ సంబరాలు



- అధిక వర్షాలతో బతుకమ్మకు తంగేడు పువ్వు కరువు
- బంతిపూలతో ఈసారి బతుకమ్మలు
- బతుకమ్మ సంబరంలో మునిగితేలిన మహిళలు
- బతుకమ్మకు కనుకరించిన వర్షం
- స్థానిక చెరువులలో నిమజ్జనం
- తగు చర్యలు చేపట్టిన మున్సిపల్ శాఖ, దేవాలయ కమిటీ

**గుమ్మడిదల, సెప్టెంబర్ 30 (సిరి న్యూస్ ):** తెలంగాణ సంప్రదాయంలో మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో గౌరమ్మగా పూజించే బతుకమ్మ సంబరాలను మహిళలు ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు. దసరా పండుగకు ఒక రోజు ముందుగా వచ్చే సద్దుల బతుకమ్మ పండుగ గుమ్మడిదల మండలంలో అత్యంత భక్తి శ్రద్ధలతో మహిళలు అమ్మవారిని బతుకమ్మ రూపంలో అలంకరించి గ్రామంలోని ప్రధాన వీధుల వద్ద ఒకచోట చేర్చి తెలంగాణ యాసలో పాటలు పాడుతూ లయబద్ధంగా చప్పట్లు కొడుతూ గౌరమ్మ చుట్టూ తిరిగారు. అనంతరం స్థానికంగా ఉన్న చెరువులలో సద్దుల బతుకమ్మలను నిమజ్జనం చేశారు. మండలంలోని గుమ్మడిదల, బొంతపల్లి, వీరన్నగూడెం, దోమడుగు, అనంతారం, కానుకుంట, కొత్తపల్లి, రామ్ రెడ్డి బావి, వీరారెడ్డిపల్లి గ్రామాలలో బతుకమ్మ పండుగను మంగళవారం జరుపుకున్నారు. ఈ బతుకమ్మ సందర్భంగా ఎక్కడ కూడా ఇబ్బందులు ఎదురు కావద్దని చెరువుల వద్ద అన్ని ఏర్పాట్లను మున్సిపల్ కమిషనర్ దశరథ పరిశీలించారు.

### బతుకమ్మకు కనుకరించిన వర్షం

గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కూరియడంతో బతుకమ్మ పండుగను ఎలా జరుపుకోవాలని మహిళలు నిరాశతో ఉన్నప్పటికీ వారి ఆశలకు వర్ణ దేవుడు కనుకరించాడు. తెలంగాణ సంప్రదాయంలో బతుకమ్మ పండుగలకు ప్రత్యేక ప్రసిద్ధి ఉన్నందున వర్ణదేవుడు సద్దుల బతుకమ్మ పండుగకు కరుణించడంతో మహిళలు అంతా బతుకమ్మ పండుగలను ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు. మహిళలంతా పండుగకు ప్రత్యేకంగా పట్టు వస్త్రాలను ధరించి బతుకమ్మ పండుగలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలందరూ వరుణ దేవునికి సైతం పూజలు చేశారు.

### గుమ్మడిదలలో అలరించిన బతుకమ్మ సంబరాలు

పురపాలక సంఘం మరియు మండల కేంద్రమైన గుమ్మడిదల లో బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటినాయి. స్థానికంగా ప్రాథమిక పాఠశాల ఆవరణంతో పాటు ప్రధాన రహదారి పైన బతుకమ్మల కోసం అన్ని ఏర్పాట్లు చేయడంతో సౌండ్ బాక్స్ లను పెట్టి పాటలను పెట్టడంతో అన్ని రకాల బతుకమ్మ పాటలతో మహిళలు సంబరంగా సద్దుల బతుకమ్మను జరుపుకున్నారు. అనంతరం స్థానిక ఎర్ర చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శాఖ సిబ్బంది, దేవాలయ కమిటీ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.





# మహాగౌరీ దేవి రూపంలో ఏడుపాయల వనదుర్గామాత



**మెదక్ రూరల్ సెప్టెంబర్ 30 (సిరి న్యూస):** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీఏడుపాయల వనదుర్గామాత సన్నిధిలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి.తొమ్మిదవ రోజైన మంగళవారం అష్టమిని పురస్కరించుకొని శ్రీ ఏడుపాయల వనదుర్గామాత మహాగౌరీ (ఎరుపు రంగు పట్టు వస్త్రాలతో) శ్రీదుర్గాదేవి అవతారంలో దగడగలడుతూ భక్తులకు దర్శనమిచ్చారు.ఈ సందర్భంగా రాజగోపురంలో ఉత్చవ విగ్రహాన్ని సైతం మహా గౌరీ దేవి రూపంలో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.గోకుల్ షెడ్ లో నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్చవ విగ్రహాన్ని మహా గౌరీ (శ్రీ దుర్గా దేవి) ఎరుపు రంగు పట్టు వస్త్రాలతో అలంకరించి గణపతి పూజతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు తగిన ఏర్పాట్లు చేశారు. నేడు శ్రీ మహిషాసురమర్ధిని దేవిగా నేడు శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పదివ రోజైన బుదవారం నవమిని పురస్కరించుకొని శ్రీ మహిషాసుర మర్ధినిదేవి (సిద్ధిరాత్రి) దేవిగా(మెరూన్ రంగు పట్టు వస్త్రాలతో) త్రిశూలం చేత బూని దర్శనమివ్వనున్నారని ఆలయ అధికారులు తెలిపారు.భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి వివిధ రూపాల్లో దర్శనమిస్తున్న అమ్మవారినీ దర్శించుకొని అమ్మవారి కృపకు కృపార్థులు కాగలరని కోరారు.

### అమ్మవారి దయతో అందరూ సుభిక్షంగా ఉండాలి

- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి
- ఏడుపాయల దుర్గమ్మను దర్శించుకున్న మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి

**మెదక్ ప్రతినిధి:సెప్టెంబర్ 30 (సిరి న్యూస్) :** మెదక్ జిల్లా పాపన్నపేట్ మండలం శ్రీ ఏడుపాయల వన దుర్గ భవాని అమ్మవారిని మెదక్ జిల్లా బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి మంగళవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గోగుల్ షెడ్డులో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వనదుర్గాదేవిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ అర్చకులు చాలువతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ .. అమ్మవారి దయతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.వీరి వెంట ఏడుపాయల దేవస్థానం మాజీ చైర్మన్లు బాలా గౌడ్, విష్ణువర్ధన్ రెడ్డి, పాపన్నపేట మండల పార్టీ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు జగన్, నాయకులు గంగ రెడ్డి,శ్రీనివాస్ గౌడ్, సంజీవ రెడ్డి ,సాయి వర్ధన్ గౌడ్, సామెల్ మండల పరిధిలోని వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ నిర్మాణాలపై రెవెన్యూ కొరడా

- 14 నిర్మాణాలను కూల్చివేసిన రెవెన్యూ అధికారులు
- నిర్మించడం కూల్చివేయడం రొటీన్, వీటికి శాశ్వత పరిష్కారం ఎక్కడ?

**అమీన్ పూర్, సెప్టెంబర్ 30 (సిరిన్యూస్)**

:అమీన్ పూర్ మండలం సుల్తాన్పూర్ గ్రామం 457/2 ప్రభుత్వ సర్వే నంబర్ భూధాన్ భూముల్లో నిర్మించిన 8 అక్రమ నిర్మాణాలు, 6 బేస్మెంట్ లను మొత్తం 14 నిర్మాణాలను, తాహసిల్దార్ వెంకటేశం ఆధ్వర్యంలో కూల్చివేతలు చేపట్టారు, ఈ సందర్భంగా తాహసిల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపడితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, నిర్మాణాలను కూల్చివేయడమే కాకుండ, వాటికి పాల్పడిన, వారికి సహకరించిన వారిపై క్రిమినల్ కేసులు కూడా నమోదు





చేస్తామని హెచ్చరించారు, ఇదంతా ఒకవైపు అయితే మరోవైపు ఏంటంటే ,, అమీన్ పూర్ మున్సిపల్ పరిధి హైదరాబాద్ పట్టణానికి కూతవేటు దూరంలో ఉండి రాకెట్ స్పీడుతో అభివృద్ధి చెందుతున్న మండలం కావడంతో ఇక్కడి భూముల రేట్లు ఆకాశాన్ని అంటుతుంటాయి, ప్రభుత్వ భూములు కనబడితే చాలు రియాల్టర్లు అక్రమార్కులు పాగ వేస్తారు, వారి పలుకుబడిని ఉపయోగిస్తూ నిర్మాణాలు చేపట్టి వ్యాపారం చేస్తూ అమాయక ప్రజలను బలి చేస్తూ ఉంటారు, వారికి ఇక్కడున్న రాజకీయ ప్రజా ప్రతినిధులు సైతం తోడు ఉండి వాటా లు పంచుకుంటూ ఉంటారు, ప్రభుత్వ భూముల్లో అక్రమార్కులు నిర్మాణాలు చేపట్టడం అధికారులు కూల్చివేయడం రోజువారి తంతు నడుస్తూనే ఉంది, నిజాయితీ గల అధికారులు వచ్చినప్పుడు ఇలాంటి అక్రమాలను కూలుస్తూ వారి చేతనంతలో ప్రభుత్వ భూములను కాపాడేందుకు ప్రయత్నిస్తుంటారు, అక్రమ నిర్మాణాలను నిలువరించడం కేవలం రెవెన్యూ శాఖతో సాధ్యపడదు, ఇట్టి అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్టు వేయాల్సిన మున్సిపల్ శాఖ, నిర్మించిన నిర్మాణాలకు విద్యుత్ మీటర్లు ఇస్తు ప్రోత్సహించే విద్యుత్ శాఖ కానీ మాకు ఎలాంటి సంబంధం లేదు అని రీతిన దర్జాగ పబ్బం గడుపుకుంటున్నారు, సంబంధిత శాఖలు వారి వారి విధులను సరైన పద్ధతిలో నిర్వహిస్తూ ప్రభుత్వ ఆదాయాన్ని గండి కొట్టే అక్రమార్కులను నిలువరించి, అడ్డుకట్ట వేసి అక్రమాలకు శా శ్వత పరిష్కారం దొరికేది ఎప్పుడు అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

# ఆనందం మాటున పొంచి ఉన్న ప్రమాదం

- సంతోషంగా విజయదశమి పండుగను నిర్వహించుకోవాలి
- పాఠశాలలకు దసరా సెలవుల్లో...
- సరదా కోసం ఈతకు వెళితే అనంతలోకాలకు
- తల్లిదండ్రుల ప్రత్యేక పర్యవేక్షణ అవసరం

**గుమ్మడిదల, సెప్టెంబర్ 30 (సిరి న్యూస్):** పండుగ సెలవుల్లో పిల్లలు సరదాగా గడిపేందుకు ఎక్కువగా ఇష్టపడతారు. ఇదే సమయంలో ఏ విధమైన అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా వారిని కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రుల పైన ఎంతైనా ఉంది. ఈ నెల 21 వ తేదీ నుండి అక్టోబర్ 5 వరకు పాఠశాలకు సెలవులు వచ్చాయి. తల్లిదండ్రులతో కొందరు కలిసి విహారయాత్రలకు వెళ్తున్నారు. మరికొందరు చిన్నారులు గ్రామాలలోనే ఉంటూ పొలాల వద్ద ఉన్న బావులు, కాలువలు నీటి గుంతల వద్దకు వెళుతూ ప్రమాదాల బారిన పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. వర్షాకాల సీజన్లో భారీ వర్షాలు కురియడంతో గ్రామాలలోని చెరువులు కుంటలు బావులు పూర్తిగా నిండి పొంగిపొర్లుతున్నాయి. పిల్లలను ఎట్టి పరిస్థితులలో వాటి వద్దకు పోకుండా చూసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆడుకునే స్థలాలలో విద్యుత్ స్తంభాలు, తీగలు ప్రమాదకరంగా ఉన్నాయో గమనించాలి. ఎత్తైన మేడలు శిథిలావస్థలో ఉన్న భవనాలలో ఆటలాడకుండా చూడాలి. ఇండ్లలో అగ్గిపెట్టె కిరోసిన్ పెట్రోల్ వంటి పేలుడు పదార్థాలు అందుబాటులో లేకుండా చూడాలి. చిన్నారులను ఒంటరిగా వాహనాలు నడపకుండా జాగ్రత్తలు తీసుకోవాలి . అపరిచితతో దూరంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలి. వర్షాలు కురిడం మూలాన ఎక్కడపడితే అక్కడ మీరు నిలువ ఉండడంతో డెంగ్యూ, టైఫాయిడ్ వంటి జరాలు వచ్చే అవకాశం ఉన్నందున మురికి గుంతల వద్ద ఆడకుండా చూడాలి. ప్రస్తుతం గ్రామాలలో కుక్కల సంఖ్య రోజురోజుకు పెరిగిపోతున్నది. కుక్కలు పిల్లల పై దాడికి దిగుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. కుక్కల దాడికి గురి కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవలసిన బాధ్యత తల్లిదండ్రుల పైన ఉంది.





## చెరువులు కుంటలో స్నానాలకు వెళ్ళవద్దు

ప్రమాదకరమైన చెరువులు కుంటలలో పిల్లలు స్నానాలకు వెళ్లకుండా చూడాలి. వర్షాలు కురిడం మూలాన చెరువులు కుంటలు పూర్తిస్థాయిలో నిండిపోయినాయి ఎక్కడ ఎంత లోతు ఉన్నది అన్న విషయం ఎవరికీ తెలియని పరిస్థితిలో ఉన్నందున ఎవరిని కూడా చెరువులు ప్రాంతాలకు పోకుండా చూడాలి. ప్రమాదకర స్థలాలలో ఆటలు ఆడకుండా చూడవలసిన అవసరం ఎంతైనా ఉంది. దసరా సెలవులు చిన్నారులను ఇంటివద్దె ఉండేలా తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రతి ఒక్కరూ ఈ దసరా పండుగకు సుఖసంతోషాలతో దసరా పర్వదినాన్ని జరుపుకోవాలని అవసరమే ఎంతైనా ఉంది కాబట్టి ప్రతి తల్లిదండ్రులు ఇలాంటి ఇబ్బందులకు గురికాకుండా తమ పిల్లలను తమ పర్యవేక్షణలో ఉండేలా చూసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# మెదక్ మండలంలో సద్దుల బతుకమ్మ ఉత్సవాలు





- పట్టణంతోపాటు పల్లెలో వాడవాడల్లో బతుకమ్మ ఉత్సవాలు
- బతుకమ్మ వేడుకల్లో భారీ సంఖ్యలో పాల్గొన్న మహిళలు
- ఆకట్టుకున్న డీజే చెప్పుల్లు బతుకమ్మ పాటలు

**మెదక్ రూరల్ సెప్టెంబర్ 30 (సిరి న్యూస్) :** తెలంగాణ సాంస్కృతిక వైభవానికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగలో భాగంగా మంగళవారం మెదక్ పట్టణంతో పాటు మెదక్ మండలంలోని పరిసర గ్రామాలలో వాడవాడల్లో సద్దుల బతుకమ్మ ఉత్సవాలు వైభవంగా జరిగాయి. తీరొక్క రంగులతో పేర్చిన బతుకమ్మలను తీసుకొని వచ్చి ఒక్క చోట పేర్చి, మహిళలందరూ బతుకమ్మ పాటలు పాడుతూ సంబరాలు జరుపుకున్నారు. గ్రామాలలో సంప్రదాయాన్ని పాటించే బతుకమ్మ పండుగను భక్తి భావంతో జరుపుకున్నారు. దసరా పండుగకు ముందు రోజు జరిగే ఈ పండుగను మహిళలు, యువతులు ఎంతో ఉత్సాహంగా నిర్వహించేందుకు గ్రామాల్లో ఏర్పాట్లు చేశారు. స్త్రీలు ఐదు రకాల వంటకాలైన పులిహోర, పెరుగు అన్నం, చింతపండు అన్నం, నువ్వుల అన్నం, బెల్లం అన్నం వంటి "సద్దులు" సిద్ధం చేసి పూలతో అలంకరించిన బతుకమ్మను ఆరాధిస్తారు. ఊరూరా, కాలనీల వారీగా మహిళలు ఒకచోట చేరి బతుకమ్మ చుట్టూ వలయాలు కట్టి పాటలు పాడుతూ ఆడిపాడుతారు. సద్దుల బతుకమ్మ పండుగలో గౌరమ్మను ఆరాధించి కుటుంబ సుఖశాంతులు,



క్షేమాలు కలగాలని కోరుకుంటారు. సామాజిక ఐక్యత, స్నేహం, పంచుకోవడం అనే విలువలకు ప్రతీకగా నిలిచే ఈ పండుగ తెలంగాణ అంతటా మహిళల సంబరాలకు వేదిక గా నిలిచింది. సాయంత్రం లోపు రాష్ట్రంలోని అన్ని పట్టణాలు, గ్రామాల్లో, సద్దుల బతుకమ్మ ఉత్సవాలు ఉత్సాహంగా జరిపి, బతుకమ్మ పండుగకు ముగింపు పలుకుతారు.



# సద్దుల బతుకమ్మ ఉత్సవ వైభవం

- తెలంగాణ ఆడపడుచుల బతుకమ్మ పండుగ
- అత్తారింటి నుంచి అమ్మారింటికొచ్చి ఘనంగా నిర్వహించుకునే పండగ





**మెదక్ రూరల్ సెప్టెంబర్ 30 (సిరి న్యూస్) :** తెలంగాణ రాష్ట్రం సాంస్కృతిక పరంగా ఎంతో గొప్పదనం కలిగి ఉంది. ఈ రాష్ట్ర రుచులు, సంప్రదాయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించిన ప్రార్థనా పండుగ బతుకమ్మ. ఆశ్వయుజ మాసం ప్రారంభమైన దగ్గరినుంచి తొమ్మిది రోజుల పాటు జరిపే బతుకమ్మ పండుగలో అత్యంత ముఖ్యమైనది "సద్దుల బతుకమ్మ". ఈ రోజు తెలంగాణ మహిళలు పూలతో, పిండివంటలతో ఆలంకార మిక్కిలి బతుకమ్మను సిద్ధం చేస్తారు. ఇది సంక్షేమం, ఐక్యత, మహిళా సమూహాల్లో స్నేహబంధాలకు ప్రతీకగా నిలుస్తుంది. ఈ వేడుకల్లో మహిళలు, వారు సమకూర్చిన పూలను పూల బతుకమ్మగా పేర్చడం, ఆ తరువాత తమ స్నేహితులతో పాటలు పాడుతూ, చిరున వ్వులతో కలసి ఊరేగింపుగా జరుపుకోవడం ఆనవాయితీగా ఉంది. గ్రామాలు, పట్టణాలు పూల వర్ణంతో కళకళలాడుతాయి. బతుకమ్మ వేడుకలు తెలంగాణ మహిళల ఆత్మబలం, సామాజిక ఐక్యతకు ప్రతినిధిగా నిలుస్తాయి. ప్రభుత్వం, ప్రజా సంఘాలు కూడా ఈ ఉత్సవాన్ని ఘనంగా జరిపేందుకు కార్యక్రమాలు నిర్వహిస్తాయి. ఈ తరుణం రాష్ట్ర ప్రజలందరికీ సద్వినియోగం, ఆనందాన్ని, సమైక్యతను ప్రసాదిస్తుంది. తెలంగాణతో పాటు దేశవిదేశాల్లోని తెలుగు మహిళలు కూడా జాతీయ భావాన్ని చాటుతూ సద్దుల బతుకమ్మను ఘనంగా నిర్వహించుకుంటారు..



# సద్దుల బతుకమ్మ పండుగ



**మెదక్ రూరల్ సెప్టెంబర్ 30 (సిరి న్యూస్) :** తెలంగాణ ఆడబిడ్డల ఆధ్యాత్మిక సాంస్కృతిక ఆరాధనలో అగ్రగణ్యంగా నిలిచిన పండుగ బతుకమ్మ. ఆశ్వయుజ మాసంలో తొమ్మిది రోజులు జరిగే ఈ పూల పండుగలో సద్దుల బతుకమ్మ ప్రత్యేక స్థానం కలిగి ఉంది. దసరా పర్వదినానికి ఒక రోజు ముందు జరుపుకునే ఈ పండుగను మహిళలు పెద్ద ఎత్తున ఘనంగా నిర్వహిస్తారు.

**పండుగ విధానం :**

సద్దుల బతుకమ్మ రోజున స్త్రీలు తెల్ల బియ్యంతో చలివిందల వంటకాలు చేస్తారు. వాటిలో పులిహోర, దద్దోజనం పెరుగు అన్నం, చింతపండు అన్నం, నువ్వుల అన్నం, జగ్గరి అన్నం వంటి ఐదు రకాల "సద్దులు" తయారు చేస్తారు. ఈ వంటకాలతో పాటు పూలతో బతుకమ్మను అలంకరించి ఊరంతా ఆడపిల్లలు, ఆడవా రందరూ కలిసి గుమ్మడికాయను ప్రతీకగా పెట్టి పాడుతూ, ఆడుతూ బతుకమ్మ చుట్టూ తిప్పుతారు.

**భక్తి ఆనంద సమ్మేళనం :**

సద్దుల బతుకమ్మలో మాత గౌరి దేవిని పూలతో పూజించి శాంతి, సంపద, క్షేమాలు కలగాలని కోరుకుంటారు. ఇది కేవలం పూజా కార్యక్రమం మాత్రమే కాదు, స్నేహం, ఐక్యత, పంచుకోవడం అనే తెలంగాణ సాంస్కృతిక విలువల సమ్మేళనం. ప్రత్యేకత,తెలంగాణ ఆడపిల్ల

- తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టే పండుగ
- తెలంగాణ ఆడపడుచులకు సాంప్రదాయ పండుగ, ఆడపడుచుల ఆత్మగౌరవం సద్దుల బతుకమ్మ





లతో మాత్రమే జరుపుకునే ప్రత్యేక పండుగ.* గ్రామీణ , పట్టణ ప్రాంతాల్లో సమానంగా ఉత్సాహం. కుటుంబ బంధాలను, సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడే వేదిక.

**అంతిమ వేడుక :**

సద్దుల బతుకమ్మ అనంతరం, దసరా రోజున సరస్వతి దుర్గాదేవి ఆరాధన తో పాటు బతుకమ్మ పండుగకు సంపూర్ణ ముగింపు లభిస్తుంది.



# మెదక్ లో సద్దుల బతుకమ్మ వేడుకలు

- అంబరాన్నంటిన సద్దుల సంబురం
- బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి





**మెదక్ సెప్టెంబర్ 30 (సిరిన్యూస్) :** సాంప్రదాయాన్ని ప్రతిబింబించే బతుకమ్మ పండుగను భక్తి భావంతో జరుపుకుంటూ, మహిళల ఐక్యతను ప్రతిబింబించే ఈ వేడుకలను జరుపుకోవడం సంతోషంగా ఉంటుందని మెదక్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి అన్నారు.మంగళవారం మెదక్ జిల్లా కేంద్రంలో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి.మెదక్ పట్టణంలోని శ్రీ కోదండ రామాలయంలో బతకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి. రామాలయం ప్రధాన అర్చకుడు భాష్యం మధుసూదనచారి ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి,మాజీ మహిళా కౌన్సిలర్లు,మహిళలు కలసి గౌరమ్మకు పూజలు చేశారు.ఈ బతుకమ్మ వేడుకల్లో పద్మ దేవేందర్ రెడ్డి పాల్గొని మహిళలు తీరొక్కపూలతో బతుకమ్మలను అందంగా పేర్చి,చిన్నారులు యువతులు,మహిళలతో కలిసి లయబద్ధంగా బతుకమ్మ ఆడి పాటలు పాడరు.ఈసందర్భంగా పద్మ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారి హయంలో తెలంగాణ బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుపుకున్నామని గుర్తు చేశారు.కానీ ఇప్పుడు అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం తెలంగాణ తల్లి చేతిలో ఉన్న బతుకమ్మను తొలగించారని అసహనం వ్యక్తం చేశారు.తెలంగాణ సాంప్రదాయాన్ని ప్రతిబింబించే బతుకమ్మ పండుగను భక్తి భావంతో జరుపుకుంటూ, మహిళల ఐక్యతను ప్రతిబింబించే ఈ వేడుకలను జరుపుకోవడం సంతోషంగా ఉంటుందని అన్నారు. బతుకమ్మ పండుగ ద్వారా మన సంస్కృతి,సంప్రదాయాలు మరింత బలోపేతం అవుతాయని తెలిపారు.అనంతరం స్థానిక చెరువుల్లో పోయిరా గౌరమ్మ.. పోయిరావమ్మా' అంటూ వీడ్కోలు పలికి,ఒకరికొకరు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు.ఈ వేడుకల్లో మాజీ మహిళా కౌన్సిలర్లు సులోచన ప్రభురెడ్డి, విజయలక్ష్మి,మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి,మాజీ కౌన్సిలర్లు ఆర్కే.శ్రీనివాస్,మాయ. మల్లేశం,నాయకులు లింగారెడ్డి, గడ్డమీద కృష్ణ గౌడ్,ఏనుగుల. రాజు,మేడిశెట్టి శంకర్, ఇస్మాయిల్,మోహన్ నాయక్, శ్రీను నాయక్, స్వామి నాయక్ , మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## తెలంగాణ సంస్కృతిలో ప్రకృతికి, బతుకమ్మకు ప్రత్యేక స్థానం

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
- కుటుంబ సభ్యులతో బతుకమ్మ సంబరాల్లో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కుటుంబ సభ్యులు





**మెదక్ సెప్టెంబర్30 (సిరిన్యూస్) :** తెలంగాణ సంస్కృతిలో ప్రకృతికి ప్రత్యేక స్థానం కల్పిస్తూ ప్రకృతిలో లభించే పూలను బతుకమ్మగా పేర్చి దేవతగా పూజించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.మంగళవారం పట్టణంలోని కోదండ రామాలయం ఆవరణలో జరిగిన సద్దుల బతుకమ్మ వేడుకలు హాజరై మాట్లాడుతూ ప్రకృతిలో లభించే పూలను సేకరించి బతుకమ్మగా పేర్చి రోజుకు ఒక తీరుగా పూజించి ప్రకృతికి ప్రత్యేక స్థానం కల్పించడం ద్వారా తెలంగాణ సంస్కృతిని ప్రపంచ దేశాలకు చాటి చెప్పడం జరుగుతుందని తెలిపారు.ప్రకృతిని పూజించే సంస్కృతికి నిదర్శనం బతుకమ్మ వేడుక అని అన్నారు.మహిళలందరూ కలిసి సంతోషంగా జరుపుకునే బతుకమ్మ అని అన్నారు. కలెక్టర్ దంపతులు కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు.



### సద్దుల బతుకమ్మ పెద్ద బతుకమ్మ పండగ వేడుకలు



**కొల్చారం సెప్టెంబర్ 30 ( సిరి న్యూస్):** సద్దుల బతుకమ్మ పెద్ద బతుకమ్మ పండగలను పురస్కరించుకొని మండల కేంద్రమైన కొల్చారంతోపాటు మండల పరిధిలోని తదితర గ్రామాలలో మంగళవారం చివరి రోజు కావడంతో సద్దుల బతుకమ్మ పెద్ద బతుకమ్మ పండుగలను మహిళలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు పూలను పూజించే బతుకమ్మ ఆయా గ్రామాల ప్రధాన వీధుల వద్ద బతుకమ్మ లను ఊరేగింపుగా తీసుకువచ్చి భక్తిశ్రద్ధలతో బతుకమ్మ పాటలను పాడారు తమ కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులు రైతులు అందరూ బాగుండాలని బతుకమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామ పురోహితుల సమక్షంలో సంప్రోక్షణ నిర్వహించిన అనంతరం సమీప చెరువులలో గంగమ్మ ఒడికి చేర్చారు గ్రామ స్తులంతా ఒకేసారి మహిళలు పెద్ద ఎత్తున రావడంతో పెద్ద పండుగ వాతావరణం నెలకొంది...



### ఘనంగా సద్దుల బతుకమ్మ పండుగ

**పెద్ద శంకరంపేట్:సెప్టెంబర్ 30 (సిరి న్యూస్) :** మంగళవారం పెద్ద శంకరంపేట పట్టణంలో సద్దుల బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు.. పేటలోని పద్మశాలి సంఘం, నిలి సంఘం,పోచమ్మ గల్లి, సంస్కార్ స్కూల్, ప్రియాంక కాలనీ, దుర్గమ్మ గుడి, కొండలు రాయిని గుడి,చిమ్మ గల్లి, రేణుక ఎల్లమ్మ మందిరం, రామ మందిరం, మార్కండేయ మందిరం వద్ద మహిళలు బతుకమ్మలను తంగేడు,చామంతి,బంతి,గునుగు పువ్వు, సీతమ్మ జడలు లాంటి వర్ణాలు గల పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించి ఆయా కూడలల్లో తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా పాటలను పాడుకుంటూ నృత్యాలు చేశారు.. గ్రామంలోని మహిళలు పలు కాలనీలలో కోలాటాల ప్రదర్శన అందర్నీ ఆకర్షించింది.. పెద్ద శంకరంపేట చెరువు బతుకమ్మ కుంట వద్ద నిమర్జనం కు ఇబ్బందులు కలగకుండా గ్రామపంచాయతీ కార్యదర్శి వెంకట్ రాములు సిబ్బంది ఏర్పాట్లను చేశారు..



### ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**మనోహరాబాద్, సెప్టెంబర్ 30 (సిరి న్యూస్):** సద్దుల బతుకమ్మను పురస్కరించుకొని మండలంలోని దండుపల్లి, పాలాట తదితర గ్రామాలలో ఘనంగా మహిళలు సద్దుల బతుకమ్మ వేడుకలను నిర్వహించుకున్నారు. రంగురంగుల తీరొక్క పూలతో బతుకమ్మలను, గౌరమ్మలను తయారు చేసి పూజలు నిర్వహించారు. గ్రామ చావిడి వద్ద బతుకమ్మలను పేర్చి మహిళలు, యువతులు, బాలికలు, ఆటపాటలతో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. అనంతరం స్థానిక చెరువులలో నిమజ్జనం చేశారు.



# పార్టీ ప్రకటించిన అభ్యర్థుల గెలుపునకు కృషిచేయాలి



**మనోహరాబాద్, సెప్టెంబర్ 30 (సిరి న్యూస్) :** స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అధిష్టానం బీఫామ్ టికెట్ ఇచ్చి ప్రకటించిన అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పార్టీ ప్రధాన కార్యదర్శి కరాటే మల్లేష్ ముదిరాజ్, ఉపాధ్యక్షుడు సాధు సత్యనారాయణ, గజ్వేల్ నియోజకవర్గం పార్టీ ఇంచార్జ్, కాళ్లకల్ తాజా మాజీ సర్పంచ్ నత్తి మల్లేష్ ముదిరాజ్, రాష్ట్ర నాయకులు చంద్రశేఖర్ ముదిరాజ్, పురం మహేష్ ముదిరాజ్ లు నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. మంగళవారం మండలంలోని కాళ్లకల్ లో పార్టీ నాయకుల, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. త్వరలో జరిగే జడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికల కోసం పార్టీ టికెట్ ఆశించే అభ్యర్థులు తమ పేర్లను అధిష్టానానికి అభ్యర్థన చేశారు. మనోహరాబాద్ జెడ్పిటిసి జనరల్ మహిళ కావడంతో ఈ పోటీ కోసం నత్తి లావణ్య మల్లేశం, జక్కిడి మానస నరేందర్ రెడ్డి, కవితా సాయిబాబా లు తమ పేర్లను నమోదు చేసుకున్నారు. మండలంలో ఏడు ఎంపీటీసీ స్థానాలు ఉండగా ఒక్కో ఎంపీటీస స్థానానికి ముగ్గురు చొప్పున తమ పేర్లను నమోదు చేసుకున్నారు. ఈ పేర్ల లిస్టును అధిష్టానానికి పంపిస్తామన్నారు. అధిష్టానం నాయకులు ఎవరి పేర్లు ప్రకటించిన మిగతా వారంతా కలిసికట్టుగా ప్రతి ఒక్కరికి గెలుపు కోసం పాటుపడాలని వారు సూచించారు. ఈ సమావేశంలో నాయకులు కమ్మరి నరేంద్ర చారి, లబ్ది పీర్ల ప్రభాకర్ గౌడ్, ఎర్రోళ్ల కృష్ణ, కొత్తూరు మల్లేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏడుపాయల దేవి శరన్నవరాత్రుల్లో మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి



**మెదక్ రూరల్ సెప్టెంబర్30 (సిరి న్యూస్) :** ప్రసిద్ధ పుణ్య క్షేత్రమైన శ్రీఏడు పాయల వనదుర్గా మాత ఆలయంలో నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా మంగళవారం రోజు మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ అమ్మవారి కృపతో తెలంగాణ రాష్ట్ర ప్రజలు అందరూ పాడి పంటలు సుఖ,సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని కోరారు. ఈసంవత్సరం భారీ వర్షాల వల్ల తెలంగాణ రాష్ట్ర ప్రజలు చాలా నష్టపోయారని ఇప్పటికైనా అమ్మవారి దయతో వర్షాలు తగ్గి రైతులకు నష్టాలు వాటిల్లకుండా చూడాలని అమ్మవారిని కోరుకున్నట్లు చెప్పారు. అనంతరం వేద పండితులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి ఎమ్మెల్సీకి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ వెంట పాపన్నపేట మండల బిఆర్ఎస్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, ఏడుపాయల మాజీ చైర్మన్ బాలాగౌడ్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు కుమ్మరి జగన్, సర్పంచులు శ్రీనాథ్,సంజీవ్ రెడ్డి,శ్రీనివాస్ గౌడ్,సాయి రెడ్డి,మహిపాల్ రెడ్డి, శ్రీను నాయక్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గోపాల్ రావు,మాజీ డైరెక్టర్లు రఘు,మనోహర్ పాల్గొన్నారు.

# పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలి



- **జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాసరావు**

**మెదక్ రూరల్ సెప్టెంబర్ 30 (సిరి న్యూస్) :** సుదీర్ఘకాలం పోలీసు విభాగంలో విశిష్ట సేవలందించి పదవీ విరమణ పొందుతున్న సీనియర్ అసిస్టెంట్ సయ్యద్ అల్తాఫ్ ఉస్సేన్ హెడ్ కానిస్టేబుల్ ఎస్. రవీందర్ ని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శాలువా, పూలమాలతో సత్కరించి, బహుమతులు ప్రధానం చేశారు. ఎలాంటి రిమార్కులు లేకుండా సర్వీసును పూర్తి చేయడం నిజంగా అభినందనీయమని ప్రశంసించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, పోలీసు వ్యవస్థకు మీరు అందించిన సేవలు మరువలేనివి. పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో సమయం గడుపుతూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి. ఆనందంగా, సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షిస్తున్నాను. భవిష్యత్తులో మీకు ఏవైనా సమస్యలు ఎదురైనా, పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ,.శైలందర్, ఏ ఓ .మణి , సిబ్బంది పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలు

**నర్సాపూర్ సెప్టెంబర్ 30 (సిరి న్యూస్) :** మండల కేంద్రమైన కొల్చారం గ్రామానికి చెందిన సారా యాదగిరి 30. చాలా రోజుల నుండి హైదరాబాదులో జీవనం కొనసాగిస్తూ ఉన్నాడు బతుకమ్మ దసరా పండుగ నేపథ్యంలో సభ్యులతో కలిసి ఇంటికి రాగ మంగళవారం నాడు తన ద్విచక్ర వాహనంపై కొల్చారం వైపు వస్తుండగా బైకు అదుపుతప్పి కింద పడడంతో తీవ్ర గాయాలు అయ్యాయి దీంతో మెదక్ ఆసుపత్రి నుండి మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్ కు తరలించారు...

# పండగకు వెళుతున్నారా ఇల్లు జాగ్రత్త !

- **పండగా సందర్భంగా తాళాలు వేసిన ఇండ్లలో చోరీలు**




**నర్సాపూర్ సెప్టెంబర్ 30 (సిరి న్యూస్) :** పండగ సందర్భంగా దొంగతనాలు జరుగుతాయి అని పోలీసులు ఎన్నో సూచనలు తెలిపిన ప్రజలు జాగ్రత్తగా లేకపోవడంతో ఏదో ఒకచోట దొంగతనాలు జరుగుతున్నాయి నర్సాపూర్ పట్టణంలో శ్రీనివాస వైన్స్ వెనకాల ఉన్న భవనంలో దొంగతనం జరిగింది వివరాల్లోకి వెళితే చిప్పల్ తుర్తి గ్రామానికి చెందిన పెద్ద సురేష్ నర్సాపూర్ పట్టణంలో దుర్గాల మల్లేష్ ఇంట్లో అద్దెకు ఉంటున్నారు సోమవారం బతుకమ్మ పండుగ కోసం ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులకు అందరు సొంత గ్రామానికి వెళ్లగా రాత్రి సమయంలో దొంగలు 65000 రూపాయలు 5 తులాల వెండి వస్తువులు దొంగలించారు సంఘటన స్థలము పరిచిలించి సురేష్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై రంజిత్ రెడ్డి తెలిపారు

# జిల్లా పోలీస్ కార్యాలయం మెదక్ జిల్లా



**మెదక్ రూరల్ సెప్టెంబర్ 30 (సిరి న్యూస్) :** తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి ఐ ఐ టి ఏ మొయినాబాద్‌లో శిక్షణ పొందిన 66 మందిలో, మెదక్ జిల్లాకు చెందిన పోలీస్ కానిస్టేబుల్ నరేష్ ఫైరింగ్ 96 మార్కులు, పి పి టి లో 98 మార్కులు సాధించి అద్భుత ప్రతిభ కనబరిచి, ఐ ఐ టి ఏ, ట్రైనింగ్ ప్రిన్సిపాల్ చేత మెడల్‌ను అందుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ నరేష్ కు సర్టిఫికెట్ ను మెడల్ ను వేసి అభినందించారు. ఎస్పీ మాట్లాడుతూ , నరేష్ ప్రదర్శించిన ప్రతిభ మెదక్ జిల్లా పోలీస్ విభాగానికి గర్వకారణం. ఇలాంటి శిక్షణా కార్యక్రమాల్లో ప్రతిభ కనబరిచే సిబ్బందిని జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తుంది. నరేష్ లాంటి యువ సిబ్బంది కృషి భవిష్యత్తులో మరింత ఉన్నతస్థాయికి తీసుకువెళ్తుంది అని తెలిపారు.ఈ సందర్భంగా నరేష్ కు జిల్లా ఎస్పీ రివార్డ్ మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డియస్పి రంగా నాయక్ , మరియు ఆర్ ఐ శైలందర్, ఎసైలు, నరేష్, శ్రీ.భవాని కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామగ్రామాన దేవి శరన్నవరాత్రోత్సవాలు



**గుమ్మడిదల సెప్టెంబర్ 30 ( సిరి న్యూస్):** విజయదశమి పండుగ సందర్భంగా మండలంలోని పలుకు గ్రామాలలో ఏర్పాటు చేసిన దేవి శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా భాగంగా అన్ని ఆలయాల వద్ద మండపాల వద్ద ప్రత్యేక అలంకరణలో పూజలు నిర్వహిస్తున్నారు. నిత్యం ఆలయాల వద్ద చండీ హోమాలతో పాటు అన్నదాన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. గుమ్మడిదల గ్రామంలోని దుర్గమ్మ ఆలయం వద్ద అమ్మవారిని ఆలయ అర్చకులు శంకర్ శర్మ నేతృత్వంలో దుర్గామాతగా అలంకరించి పూజలు నిర్వహించారు. మంబాపూర్ గ్రామాలలో గ్రామ దేవతలుగా పిలువబడే దుర్గమ్మలను వద్ద శరన్నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. బొంతపల్లి శ్రీ భద్రకాళీ సహిత వీరభద్రస్వామి ఆలయంలో భద్రకాళీ మాత రాజరాజేశ్వరి దేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు మంగళవారం దర్శనమిచ్చింది. అదేవిధంగా అన్నారం దోమడుగు గ్రామాలలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాల వద్ద ప్రత్యేక పూజలను నిర్వాహకులు నిర్వహించారు.

# భవాని మాత ఆశీస్సులు అందరిపై ఉండాలి



- అమ్మవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్
- మాజీ డీసీసీబీ వైస్ చైర్మన్ జైపాల్ రెడ్డి

**అందోల్ సెప్టెంబర్ 30 (సిరిన్యూస్) :** అందోల్ నియోజకవర్గం జోగిపేటలో పబ్బతి హనుమాన్ దేవాలయం దగ్గర అత్యంత ప్రధాన పండుగలు విజయదశమి ఒకటి. దేశవ్యాప్తంగా ఈ పండుగను ఎంతో ఘనంగా జరుపుకుంటారు. విజయదశమి, దసరాగా నిలబడే ఈ పర్వదినం ముందు తొమ్మిది రాతులు దేవిని అత్యంత భక్తిశ్రద్ధలతో పూజిస్తారు. అన్ని దేవాలయాలలో ఈ పూజలను జరుపుకుంటారు. శరన్నవరాత్రులలో దసరా రోజులలో అమ్మవారికి ఒక్కొక్క రోజు ఒక్కొక్క రూపంలో అలంకరించి పూజిస్తారు. నవరాత్రులలో దేవిని పూజిస్తే 10 జన్మల పాపాలు తొలగిపోతాయని ప్రగాఢ నమ్మకం కలుగుతుంది. శరన్నవరాత్రులలో నవదుర్గల అలంకరణలో అమ్మవారు దర్శనమిస్తున్నారు. ఒక్కొక్క రోజుల్లో ఒక్కొక్క అవతారంలో యుద్ధం చేసి విజయదశమి రోజున సమరించాలని పురాణాలు చెబుతున్నాయి. అందుకే అమ్మవారు ఒక్కొక్క రోజు ఒక్కొక్క అలంకరణ చొప్పున భక్తులకు దర్శనమిస్తుంది. దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మున్సిపాలిటీ పబ్బతి హనుమాన్ మందిరం దగ్గర ఏర్పాటు చేసిన దుర్గమ్మ మండపంలో మంగళవారం దర్శించుకున్నారు. దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గామాత వద్ద భక్తుల ఆర్థిక సహాయంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ నిర్వాహకులు పులుగు గోపాల్ , మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్, మాజీ డిసిసిబి వైస్ చైర్మన్ జైపాల్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ డిబి నాగభూషణం, మాజీ ఎంపీపీ బాలయ్య, మాజీ మండల అధ్యక్షుడు లక్ష్మీకాంత్ రెడ్డి, లింగ గౌడ్, చాపల వెంకటేశం, మాచర్ల విజయ్ కుమార్, శంకరయ్య, జి శ్రీనివాస్, కరుణాకర్, సాటికే రాజు, దాసరి దుర్గేష్, మొగులయ్య, దిలీప్ జైన్, రమణ, నీరుడి లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు.

# దసరా సందడి



**సదాశివపేట. సెప్టెంబర్ 30. (సిరి న్యూస్)** సదాశివపేటలో దసరా సందర్భంగా శాస్త్రి రోడ్డు, సుభాష్ రోడ్ బస్టాండ్ తిలక్ రోడ్డు గాంధీ చౌక్ లు రోడ్లన్నీ కిక్కిరిసిపోతున్నాయి. క్లాత్ షోరూం, షాపింగ్ మాల్స్, బ్యాంగిల్ స్టోర్స్, కిరాణా షాపులు సదాశివపేటలోని శ్రీ సాయి రాం షాపింగ్ మాల్ లో కొనుగోలుదారులతో నిండుకుండలా మారిపోయింది. వ్యాపారస్తులు ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా దసరా సందర్భంగా వ్యాపారాలు జోరందుకున్నాయన్నారు. బంగారం, ఎలక్ట్రానిక్ వస్తువులు, దుస్తులు, బట్టలు వంటి వాటి కొనుగోలు పెరుగుతుంది, దీనితో పాటు పండుగ ప్రత్యేక అవసరాలైన డెకరేషన్ సామాగ్రి, పూజా సామగ్రి, స్వీట్లు వంటి వాటి వ్యాపారం కూడా ఊపందుకుంటుంది. వ్యాపారాలు ఈ సమయంలో అమ్మకాలను పెంచుకోవడానికి ప్రత్యేక ఆఫర్లు, లక్కీ డ్రాలు, ఈవెంట్ లు వంటివి వ్యాపారస్తులు నిర్వహిస్తున్నారు.



# శరన్నవరాత్రి ఉత్సవాలలో కరాటే కళ్యాణి చే హరికథ



**సదాశివపేట. సెప్టెంబర్ 30 (సిరి న్యూస్) :** అమ్మవారికి అత్యంత ప్రీతికరమైనటువంటి ఆశ్వియుజ మాస శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని గురు నగర్ కాలనీలో శ్రీ నవదుర్గ అసోసియేషన్, కోవురి నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్నటువంటి దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఎనిమిదవ రోజు కోడూరి శరత్ చంద్ర ఆధ్వర్యంలో కరాటే కళ్యాణి చే శివపార్వతుల కళ్యాణం, సుబ్రహ్మణ్య వల్లి దేవసేన కళ్యాణ మహాత్మ్యానికి సంబంధించినటువంటి హరికథ కాలక్షేపాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ హరికథ కార్యక్రమానికి విశేషమైనటువంటి స్పందన లభించింది. బతుకమ్మ పండుగ ఉన్నప్పటికీ మహిళా మణులు అందరు కూడా అధిక సంఖ్యలో పాల్గొని, ఈ హరికథ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కాలనీ మహిళలతో కరాటే కళ్యాణి బతుకమ్మ కూడా ఆడి ఆటపాటలతో చిందులు వేశారు. ముఖ్యంగా ఈ ఆధునిక యుగంలో కనుమరుగైతున్నటువంటి ఇలాంటి కలలను ప్రోత్సహిస్తూ ఏర్పాటు చేసినటువంటి కోడూరి శరత్ చంద్రకు మహిళలందరూ కూడా అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా ఈనాటి హరికథ చెప్పడానికి విచ్చేసినటువంటి కరాటే కళ్యాణి కూడా కళాకారులను ప్రోత్సహించడంలో ముందున్నటువంటి కోడూరు శరత్ చంద్ర, నవదుర్గ యూత్ అసోసియేషన్ సభ్యులకు అభినందనలు తెలియజేశారు.

# లోపలి కోట హనుమాన్ మందిరంలో నగర సంకీర్తన



**సదాశివపేట. సెప్టెంబర్ 30. (సిరి న్యూస్)** నగర సంకీర్తనలు భాగంగా మంగళవారం నాడు ఉదయం లోపలి కోట హనుమాన్ మందిరం లో హనుమాన్ చాలీసా పారాయణం, లింగాష్టక పారాయణం సత్సంగం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హిందువు బంధువులు అత్యధిక సంఖ్యలో పాల్గొని నగర సంకీర్తన కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు లోపలి కోట హనుమాన్ మందిరం ఆలయ కమిటీ, ధన్యవాదాలు తెలిపారు.

# పర్మిషన్ లేని మహాపాలి క్లినిక్ సీజ్






**ఝరాసంగం సెప్టెంబర్ 30 (సిరి న్యూస్) :** అనుమతులు లేకుండా అల్లోపతి వైద్యం చేస్తున్న మహాపాలి క్లినిక్‌ను సంగారెడ్డి జిల్లా డీఎమ్‌హెచ్‌ఓ నాగనిర్మల సీజ్ చేశారు. మంగళవారం ఝరాసంగం మండల కేంద్రంలో ఎలాంటి ప్రభుత్వ అ నుమ తులు లేకుండా ఆర్ఎంపీ అద్వర్యంలో నిర్వహిస్తున్న క్లినిక్‌లో అకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రథమ చికిత్స మాత్రమే చేయాల్సిన ఆర్ఎంపీ క్లినిక్‌లో బెడ్లు ఏర్పాటు చేసి రోగులను అడ్మిట్ చేసుకుని అనుమతి లేని అల్లోపతి వైద్యం చేయడం వైద్య ఆరోగ్య శాఖ నియమాలకు విరుద్ధమని అంతే కాకుండా క్లినిక్ మొత్తం అపరిశుభ్రంగా ఉండడం గమనించామని అందుకే మహాపాలి క్లినిక్‌ను సీజ్ చేయడం జరిగిందన్నారు. అక్కడి నుండి స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న ల్యాబ్‌ను పరిశీలించారు. అనంతరం రికార్డులు తనిఖీ చేశారు. ఆమె వెంట స్థానిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు రమ్య, ఆస్పత్రి సిబ్బంది ఉన్నారు.

# సద్దుల బతుకమ్మ సంబురం



**రాయికోడ్, సెప్టెంబర్ 30 (సిరిన్యూస్) :** రాయికోడ్ మండల పరిధిలోని రాయిపల్లి, నాగన్ పల్లి సహా వివిధ గ్రామాల్లో మంగళవారం సద్దుల బతుకమ్మ వేడుకలను ప్రజలు సంబురం గా జరుపుకున్నారు.





# అగ్నిమాపక నూతన భవనం ప్రారంభోత్సవం

**సదాశివపేట. సెప్టెంబర్ 30. (సిరి న్యూస్) :** సదాశివపేట అగ్నిమాపక కేంద్రం నూతన భవనాన్ని తెలంగాణ ఫైర్ సర్వీసెస్, ఎమర్జెన్సీ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ సివిల్ డిఫెన్స్ డైరెక్టర్ నారాయణ రావు ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో విభాగంలోని సీనియర్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆఫీసర్ నారాయణరావు మాట్లాడుతూ సదాశివపేట అగ్నిమాపక కేంద్రం 1962లో స్థాపించబడింది. గత 63 సంవత్సరాలుగా ఈ కేంద్రం ప్రజలకు సేవలు అందిస్తోంది. కొత్త భవనం నిర్మాణం ఎంఆర్ఎఫ్ లిమిటెడ్ సంస్థ ద్వారా సీఎస్ఆర్ నిధుల కింద చేపట్టబడింది. మొత్తం 4,185 చదరపు అడుగుల విస్తీర్ణంలో గ్రౌండ్ ,వన్ ఫ్లోర్ నిర్మించబడింది

**డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఫైర్ సర్వీసెస్ సదాశివపేట ఫైర్‌స్టేషన్ సిబ్బందిని అభినందిస్తూ, ప్రజాసేవలో మరింత సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రీజనల్ ఫైర్ ఆఫీసర్ హరినాథ రెడ్డి వివిధ జిల్లాల అధికారులు హాజరు కావడం జరిగింది.**

**2014 నుంచి 2025 వరకు సదాశివపేట ఫైర్‌స్టేషన్ మొత్తం 552 అగ్ని ప్రమాదాల కాల్స్ మరియు 28 అత్యవసర , రక్షణ కార్యకలాపాలు నిర్వహించింది. ఈ కాలంలో ప్రజా ఆస్తి నష్టం నివారించబడిన మొత్తం విలువ రూ. 80.74 కోట్లు. గత 11 సంవత్సరాల్లో అగ్ని ప్రమాదాల కారణంగా ప్రాణ నష్టం ఏదీ జరగలేదు. రక్షణ కార్యకలాపాల సమయంలో మొత్తం 5 మంది ప్రాణాలను కాపాడగలిగాం.**



# కార్మిక హక్కులకు నిరంతర పోరాటం

- **సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నరసింహా రెడ్డి**
- **సంగారెడ్డి జిల్లా ఆర్గనైజ్ సెక్రెటరీగా మహేష్ ముదిరాజ్ నియామకం**
- **ఏసియన్ పెయింట్స్ పరిశ్రమ కాంట్రాక్ట్ హమాలి కార్మికులకు బోనస్**

**పటాన్ చెరు సెప్టెంబర్ 30 (సిరి న్యూస్) :** కాంట్రాక్ట్ కార్మికుల కు సైతం బోనస్ ఇప్పించిన ఘనత కేవలం ఐ ఎన్ టీ యు సీ కే దక్కుతుందని ఆ సంస్థ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కొల్కూరి నరసింహారెడ్డి అన్నారు. పటాన్ చెరు లోని ఆసియన్ పెయింట్ సంస్థ లోని కాంట్రాక్ట్ కార్మికుల కు సైతం బోనస్ ఇప్పించిన ఘనత తమకే దక్కుతుందన్నారు. సంగారెడ్డి జిల్లా ఐ ఎన్ టీ యు సీ సమావేశం పటాన్ చెరు పట్టణంలో మంగళ వారం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏసీయన్ పెయింట్స్ పరిశ్రమ పటాన్ చేరు యూనిట్ లో కాంటాక్ట్ హమాలి కార్మికులకు బోనస్ ఇప్పించిన ఘనత ఐఎన్టీయూసీ ది అని అన్నారు. ఏషియన్ పెయింట్స్ పరిశ్రమలో గత 15 సంవత్సరాలుగా అఖిల భారత ఐఎన్టీయూసీ అధ్యక్షులు డాక్టర్ జి సంజీవరెడ్డి ఆదేశాల మేరకు కాంట్రాక్ట్ హమాలీ కార్మిక సంఘం ఏర్పాటు చేసి వారికి చట్టపరమైన టువంటి హక్కులను కల్పిస్తున్న ఘనత ఐఎన్టియుసీ యేదే అని అన్నారు. పరిశ్రమలో సుమారు 700 వందల కాంట్రాక్ట్ హమాలీ కార్మికులు పనిచేస్తున్నారని చెప్పారు. అందులో స్కిల్డు కార్మికులకు 17 వేలు సెమీ స్కిల్డ్ కార్మికులకు 13 వేల 900 అన్ స్కిల్డ్ కార్మికులకు 11 వేల 800 వచ్చాయని అన్నారు. ఈ సందర్భంగా ఆయన యాజమాన్యానికి సంబంధిత కాంట్రాక్టర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో సంగారెడ్డి జిల్లా ఐఎన్టియుసి ఆర్గనైజ్ సెక్రెటరీగా మహేష్ ముదిరాజ్ కి నియామక పత్రం ఇచ్చానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఐఎన్టీయూసీ కార్యవర్గం బి సురేష్, భోజరాజు, సతీష్, తోషిబా ఐ ఎన్ టి యుసి కార్మిక సంఘం అధ్యక్షులు ఎల్లయ్య, సంజీవ్, రాజు, హమలి కార్మిక సంఘం కార్యదర్శి మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.



# నీట మునిగిన గౌడ్గాం జన్వాడా

- **ముంపు గ్రామాన్ని ట్రాక్టర్లో వెళ్లి పరిశీలించిన సబ్ కలెక్టర్ ఉమా హారతి**





**నారాయణఖేడ్ సెప్టెంబర్ 30 (సిరి న్యూస్) :** తెలంగాణ కర్ణాటక రెండు రాష్ట్రాల సరిహద్దుల్లోని నాగలగిద్ద మండల్ గౌడ్ గాం జన్వాడ. గ్రామాన్ని సింగూరు బ్యాక్ వాటర్ ఉధృతంగా రావడంతో గ్రామం తో పాటు వారి పొలాలు నీట నీట మునిగాయి. కర్ణాటకలో కురుస్తున్న వర్షానికి పైనుంచి వస్తున్న భారీ వర్ద మాజీరాలోకి చేరుకోవడంతో మంజీరా నిండుకుండలా మారి బ్యాక్ వాటర్ తో గౌడ్ గాం జన్వాడ, గ్రామం నీట మునిగింది. దీంతో భయభ్రాంతులకు గురైన గ్రామస్తులు ఎగువనన్న కర్ణాటక ప్రాజెక్టుల్లో నుంచి నీరు భారీగా వదలడంతో మూడు రోజుల నుంచి హౌ దత్ పూర్, గ్రామం నుంచి నారాయణఖేడ్ కు వెళ్లే దారిలో రాకపోకలు నిలిచిపోయాయి. స్థానికులు అధికారులు గ్రామంలోని వృద్ధులను కర్ణాటకలోని కాదుల్ కు గత అర్ధరాత్రి తరలించారు. రోజురోజుకు నీటిమట్టం పెరగడంతో గ్రామ ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. భారీగా గ్రామంలో నీరు చేరడంతో మహిళలు బతుకమ్మ ఆడ లేకపోయారు. ఈ విషయం తెలుసుకున్న నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి ట్రాక్టర్ ల్లో అధికారులను తీసుకొని గ్రామానికి వెళ్లి గ్రామాన్ని పరిశీలించి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. బాధితులకు ఎలాంటి భయం చెందకూడదని ఏమైనా అవసరం ఉంటే అధికారులకు ఫోన్లో సంప్రదించాలని ఉమా హారతి వారికి సూచించారు.

# ప్రతిఒక్కరూ జాగ్రత్తగా విధులను నిర్వహించాలి



• గుమ్మడిదల తహసీల్దార్ పరమేశం

**గుమ్మడిదల, సెప్టెంబర్ 30 (సిరిన్యూస్) :** ప్రతి ఒక్కరూ జడ్పిటిసి ఎంపీటీసీ సర్పంచ్ ఎన్నికలలో జాగ్రత్తగా తమ విధులను నిర్వహించాలని గుమ్మడిదల తహసీల్దార్ పరమేశం తెలిపారు. మండల కేంద్రమైన గుమ్మడిదలలోని రైతు వేదిక వద్ద మంగళవారం నాడు జెడ్పిటిసి ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించిన ప్రిసైడింగ్ ఆఫీసర్లకు ఎన్నికల శిక్షణా తరగతుల ను నిర్వహించారు. ప్రతి ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా తీసుకొని తమ కర్తవ్యం బాధ్యతతో విధులను నిర్వహించాలని ఆయన కోరారు. ఎన్నిసార్లు విధులను నిర్వహించినప్పటికీ ఏ ఎన్నికలకు అదే బాధ్యతతో పనిచేయాలని తెలిపారు. మండల అభివృద్ధి అధికారి ఉమాదేవి మాట్లాడుతూ అందరి సమిష్టి కృషితో పనిచేసినప్పుడే ఎన్నికలు మండలంలో విజయవంతంగా ముగుస్తాయని తెలిపారు. ఎన్నికల విధులలో పాల్గొనే ప్రతి ఒక్కరూ తమ కర్తవ్య బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని కోరారు.టిఓటి ప్రసాద్, శ్రీనివాస్ శర్మ ఎన్నికలలో ప్రిసైడింగ్ ఆఫీసర్లు ఏ విధంగా విధులు నిర్వహించాలనేది క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రాంబాబు ఎంపీ ఓ దయాకర్ రావు,మండల అభివృద్ధి అధికారి కార్యాలయ సిబ్బంది సుభాష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



# మంబాపూర్ గ్రామంలో బతుకమ్మ సంబరాలు

▪ అంబరాన్ని అంటిన బతుకమ్మ సంబరాలు



**గుమ్మడిదల రూరల్ , సెప్టెంబర్ 30 (సిరి న్యూస్) :** బతుకమ్మ సంబరాల్లో తమ బతుకమ్మలతో భారీ సంఖ్యలో హాజరైన గ్రామ మహిళలు గుమ్మడిదల మండలం మంబాపూర్ గ్రామంలో మంగళవారం బతుకమ్మ గీతాలకు అనుగుణంగా బతుకమ్మ ఆడినా మహిళలు వెల్లివిరిసిన తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా అలరించిన జానపద గీతాలతో ప్రపంచంలో ప్రకృతిని ప్రేమిస్తూ పూలను పూజించే అరుదైన పండుగ బతుకమ్మ పండుగ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం బతుకమ్మ సంబరాలు నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని గ్రామ మహిళలు తెలిపారు.



# పేదల పక్షపాతి ఎండీఆర్ ఫౌండేషన్

• ఆశా వర్కర్లకు, పూజారులకు దుస్తులు పంపిణీ చేసిన మాదిరి ప్రిథ్వీరాజ్

**పటాన్ చెరు సెప్టెంబర్ 30 (సిరి న్యూస్):** ఎం డీ ఆర్ ఫౌండేషన్ ఎప్పుడూ నిరుపేదల కోసమే కృషి చేస్తుందనీ ఆ సంస్థ వ్యవస్థాపక సహాధ్యాక్షులు మాదిరి ప్రిథ్వీరాజ్ అన్నారు. మంగళ వారం నాడు ఆయన పటాన్ చెరు డివిజన్ పరిధిలో నిత్యం శ్రమిస్తూ ప్రజలకు సేవలందిస్తున్న ఆశా వర్కర్లు, అలాగే భక్తుడికి దేవుడికి మధ్య వారధిగా నిలుస్తూ నిరంతరం సేవలందిస్తున్న పూజారులకు దసరా పండుగ సందర్భంగా కొత్త దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రిథ్వీరాజ్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీల పౌష్టికాహార లోపం లేకుండా




ప్రజలకు ప్రభుత్వం అందించే పథకాలను ఆశా వర్కర్లు నిత్యం చేరవేస్తున్నారన్నారు. అదే విధంగా పూజారులు తమ కుటుంబంతో కలసి దేవుడి సేవలో జీవితాన్ని అంకితం చేస్తున్నారు. వీరందరికీ దసరా పండుగ సందర్భంగా కొత్త దుస్తులు అందజేయడం ఆనందంగా ఉందని ప్రిథ్వీరాజ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంకా మధు సూదన్ తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డిలో వైభవంగా శివపార్వతుల కల్యాణం



**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 30 (సిరి న్యూస్) :** సంగారెడ్డిలోని శివాజీ నగర్ లో శౌర్య యువజన సంఘం ఆధ్వర్యంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. సంగారెడ్డి పట్టణానికి చెందిన అనుముల సంజన, అనుముల సంతోష్ కుమార్ దంపతుల ఆధ్వర్యంలో కల్యాణాన్ని భక్తిశ్రద్ధలతో అంగర వైభవంగా జరిపించారు. అనంతరం సుమారు 500 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సంఘం అధ్యక్షులు పిట్టల రమేష్ సభ్యులు ద్వారక రవి శివ, మహేష్ చారి, చారి, రేవంత్, భాను, శేఖర్, చిన్న తదితరులు పాల్గొన్నారు.

# జిల్లావ్యాప్తంగా 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు



• జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 30 (సిరి న్యూస్) :** శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల పాటు అనగా అక్టోబర్ 1వ తేది నుండి 31 వరకు సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా 30, 30(ఎ) పోలీసు యాక్ట్-1861 అమలులో ఉంటుందని, సంగారెడ్డి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పోలీసుల ముందస్తు అనుమతి లేనిది ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్స్, సభలు, సమావేశాలు నిర్వహించరాదని, శాంతి భద్రతలకు భంగం కలిగే విధంగా, ప్రజాధనానికి నష్టం కల్గించే, ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టకూడదన్నారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఇట్టి విషయంలో పోలీసు వారికి సహకరించవలసిందిగా ఎస్పీ సూచించారు. అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా యస్.పి.పరితోష్ పంకజ్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

# విధులు కచ్చితంగా నిర్వహించాలి




**పటాన్ చెరు సెప్టెంబర్ 30 (సిరి న్యూస్):** ప్రాదేశిక ఎన్నికల్లో సిబ్బంది తమకు కేటాయించిన విధులను కచ్చితంగా నిర్వహించాలనీ మండల విద్యాధికారి నాగేశ్వర్ నాయక్ తెలిపారు. మంగళ వారం నాడు ఆయన స్థానిక అంబేద్కర్ డిగ్రీ కళాశాల లో ప్రాదేశిక ఎన్నికల్లో పాల్గొనే సిబ్బంది కి నిర్వహించిన శిక్షణ కార్య క్రమంలో పాల్గొన్నారు. ఎక్కడ కూడా అవాంఛనీయ సంఘటన లు నమోదు కాకుండా చూడాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ మాస్టర్లు అమరేందర్ రెడ్డి, చంద్రా రెడ్డి, రూట్ ఆఫీసర్ కృష్ణ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# దేవీ నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న కార్పొరేటర్



**అమీన్ పూర్, సెప్టెంబర్ 30 (సిరిన్యూస్) :** గ్రేటర్ హైదరాబాద్ పరిధి శేరిలింగంపల్లి నియోజకవర్గం భారతి నగర్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ ఎం.ఐ.జీ కాలనీ ఫోర్త్ బ్యాచ్ మరియు సాయి బాబా ఆలయం ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో దేవి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు, ఈ ఉత్సవాల్లో భారతి నగర్ డివిజన్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు స్వయంగా అన్న ప్రసాదాలను పంపిణీ చేశారు, ఈ సందర్భంగ ఆమె మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాలు తెలంగాణ సాంప్రదాయం, భక్తి, సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలుస్తున్నాయని, ప్రతి ఏటా జరిగే ఈ వేడుకలు మహిళల శక్తి, సతీతత్వాన్ని ప్రతిబింబిస్తూ సమాజానికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని, ప్రజలంతా ఒక చోట చేరి, భక్తి భావంతో అమ్మవారిని ఆరాధించడం సమాజంలో ఐక్యతను, సాంప్రదాయ విలువలను బలపరుస్తుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు మహిళలు, పాల్గొన్నారు .



# కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలి



**రాయికోడ్, సెప్టెంబర్30 (సిరిన్యూస్) :** బీఆర్ఎస్ కార్యకర్తలు స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో ప్రతి బీఆర్ఎస్ కార్యకర్త విజయం కోసం పని చేయాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు చేవెళ్ల విటల్ అన్నారు. మంగళవారం రాయికోడ్ మండల పరిధిలోని నాగన్ పల్లి లో బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలు ఎలాంటి విభేదాలు లేకుండా పార్టీ అధిష్ఠానానికి కట్టు బడి సమిష్టి విజయం కోసం పని చేయాలన్నారు. జెడ్పిటిసి, ఎంపీటీసీలు, సర్పంచ్ లు, వార్డ్ మెంబర్లను బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శంకర్, మండల నాయకులు శ్రీనివాస్ రెడ్డి, బస్వరాజు పాటిల్, మల్లేష్ కురుమ, అంజి, తుకరం, మహబూబ్ పటేల్, విష్ణు వర్దన్ రెడ్డి, గుడ్ల లక్ష్మణ్, రాములు, మాణిక్యం, చంద్ర శేఖర్, సిద్దన్న, వివిధ గ్రామాల బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల హెల్ప్ డెస్క్ ఏర్పాటు




**(సిరిన్యూస్)** జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గరీమ అగ్రవాల్ కలెక్టరేట్ లో స్థానిక సంస్థల ఎన్నికల హెల్ప్ డెస్క్ ను ప్రారంభించారు. హెల్ప్ డెస్క్ నెంబర్ 08457-230000. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో జడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్ ఎన్నికలను రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం నిర్వహించడం జరుగుతుందని ఈ మార్గదర్శకాలను ఎవరైనా ఉల్లంఘించి ఓటర్లను మభ్య పెట్టాలని చూసిన, భయభ్రాంతులకు గురిచేయాలని చూసిన ఎన్నికలకు సంబంధించి ఇతర ఎలాంటి సమస్యలున్న హెల్ప్ లైన్ డెస్క్ లో ఏర్పాటు నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించడం లేదా కంప్లైంట్ చేయవచ్చని వాటిని రిసీవ్ చేసుకోవడానికి 24 గంటలు ప్రత్యేక సిబ్బంది పనిచేసి వాటి పరిష్కారానికి వెంటనే సంబంధిత బృందాలకు సమాచారం అందించి పరిష్కరించడం జరుగుతుందని ప్రజలు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ దేవకీదేవి, డివిజనల్ పంచాయతీ అధికారులు, ఈడియం ఆనంద్, హెల్ప్ డేస్క్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# దేవి నవరాత్రి శరన్నవరాత్రోత్సవాలు

- **అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలి**
- **బీఆర్ఎస్ మాజీ కౌన్సిలర్ భవాని నాగరత్నం గౌడ్**



**ఆందోల్ సెప్టెంబర్ 30 ( సిరి న్యూస్) :** అందోల్ నియోజకవర్గంలో గ్రామంలో విజయదశమి పండుగ సందర్భంగా మండలంలోని పలుకు గ్రామాలలో ఏర్పాటుచేసిన దేవి శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా భాగంగా అన్ని ఆలయాల వద్ద మండపాల వద్ద ప్రత్యేక అలంకరణలో పూజలు నిర్వహిస్తున్నారు. ఆందోల్ గ్రామంలోని విఠలేశ్వర నేతృత్వంలో దుర్గామాతగా అలంకరించి పూజలు నిర్వహించారు. అందోల్ గ్రామాలలో గ్రామ దేవతలుగా పిలువబడే దుర్గమ్మలను వద్ద శరన్నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. విఠలేశ్వర ఆలయంలో భద్రకాళీ మాత రాజరాజేశ్వరి అలంకరణలో అమ్మవారు భక్తులకు మంగళవారం దర్శనమిచ్చింది. అందోల్ గ్రామాలలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాల వద్ద ప్రత్యేక పూజలను నిర్వాహకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ భవాని నాగరత్నం గౌడ్, జగ్గు గౌడ్ కుటుంబ సమేతంగా అమ్మవారినీ దర్శించుకున్నారు.